## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:17 | శనివారం అక్టోబర్ 03, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ప్రారంభం

- త్వరలో కామన్ పాస్‌లోకి ఆటోలు
- రోజూ 35 లక్షల మంది ప్రయాణం
- ఒకే పాస్‌తో బస్సు--మెట్రో ప్రయాణం
- మీ–సేవ కేంద్రాల్లోనూ కామన్ పాస్
- ప్రజా రవాణా మరింత సులభతరం
- ట్రాఫిక్, కాలుష్యం తగ్గించడమే లక్ష్యం

**హైదరాబాద్:**
నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. నగరంలో ప్రజా రవాణాను ప్రోత్సహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఆర్టీసీ,మెట్రో రైల్ కామన్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎస్ సంజయ్ జాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ.. నగర ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైల్‌కు కామన్ పాస్ విధానాన్ని ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తొలి దశలో ఆర్టీసీ, మెట్రో రైల్ సేవలను కామన్ పాస్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

### ◆ రోజూ 35 లక్షల మంది ప్రయాణం

హైదరాబాద్‌లో ప్రతిరోజూ దాదాపు 30 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో, మరో 5 లక్షల మంది మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారని సీఎస్ తెలిపారు. చాలామంది ప్రయాణికులు ఇంటి నుంచి మెట్రో స్టేషన్‌కు, అక్కడి నుంచి తమ గమ్యస్థానానికి సమీపంలోని స్టేషన్‌కు, ఆపై అక్కడి నుంచి కార్యాలయం లేదా ఇతర గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తోందన్నారు. ఇలా ఒకే ప్రయాణంలో పలుమార్లు రవాణా మారాల్సి రావడంతో ప్రయాణికులకు అదనపు వ్యయంతో పాటు సమయం, శ్రమ కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

మిగతాద్ది 2 లో

# నెలలో ఒకరోజు స్వచ్ఛతపై దృష్టి పెట్టాలి: సీఎం చంద్రబాబు



శుక్రవారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. స్వచ్ఛగ్రామాలు, పట్టణాలు, సంస్థలకు అవార్డులు అందించారు.

విజయవాడ: నెలలో ఒకరోజు స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. స్వచ్ఛగ్రామాలు, పట్టణాలు, సంస్థలకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శనివారం వస్తే తనకు గుర్తొచ్చేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనన్నారు.
"స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే అనుకోవద్దు. సామాజిక బాధ్యతగా చూడాలి. ఐదు కోట్ల మంది ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. వారసత్వానికి మనం అందించేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమే. స్వచ్ఛత అంటే కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదు.. మన ఆలోచనా విధానం మారాలి. చెత్తను మా ప్రభుత్వం సమస్యగా చూడటం లేదు.. చెత్తను సంపదగా మార్చుకునే విధానం ఉంది. చెత్త ద్వారా సంపద సృష్టించేందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం శుభ్రతపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. కృష్ణా, గోదావరి నదుల్లోకి, కాలువల్లోకి కలుషితమైన మురుగునీరు వదిలేస్తున్నారు. దీని ప్రభావం మనందరం అనుభవిస్తున్నాం. వాతావరణంలో పెను మార్పులు వచ్చాయి. రాష్ట్రంలో ఇవాళ్టికి 53 శాతం లోటు వర్షపాతం ఉంది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైతేనే స్వర్ణాంధ్ర ఫలితాలు వస్తాయి" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..

**హైదరాబాద్:**
ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కచ్చితంగా తామే గెలుస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. వందకు వందశాతం తామే గెలుస్తామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రభుత్వ పార్టీకి కొంత అడ్వాన్స్ ఉంటుదనే మాట వాస్తవమే కావొచ్చు కానీ తాము ఇక్కడ గెలిచి చూపెడాతామన్నారు

2 లో



# కెప్టెన్ స్మిత్ మచ్చర్ తెగువకు టీజీ గవర్నర్ ప్రశంసలు

- కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్య సాహసాలు దేశానికి గర్వకారణం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**హైదరాబాద్:**
ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్

# రాహుల్‌కు హరీష్ లేఖ

- » ప్రైవేటీకరణపై వెంటనే జోక్యం చేసుకోవాలి
- » ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి, డిస్కంలపై ఆందోళన
- » తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలి
- » ఢిల్లీలో ఒక విధానం.. తెలంగాణలో మరో విధానమా?
- » కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేస్తున్నారా?
- » ప్రజా ఆస్తుల ప్రైవేటీకరణ దుర్మార్గం: హరీష్




# ప్రయాణికులకు బిగ్ షాక్..
## తెలంగాణలో పెరిగిన ఆటో ఛార్జీలు




**హైదరాబాద్:**
తెలంగాణలో ఆటో రిక్షా ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న ఆటో ఛార్జీల పెంపుపై ఎట్టకేలకు ప్రభుత్వం స్పష్టంచేసింది. ఆటో రిక్షా కొత్త ఛార్జీలను అధికారికంగా ఖరారు చేస్తూ జీవో నంబర్ 46ను జారీ చేసింది. ఈ మేరకు తక్షణమే తదుపరి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రవాణా శాఖను ప్రభుత్వం ఆదేశించింది.




# కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

- వారసత్వ రాజకీయాలకు గాంధీ వ్యతిరేకం
- గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ: బండి
- తెలంగాణలో రామరాజ్యం తెస్తాం
- దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం: ఆరోపణ
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

**జమ్మికుంట:**
దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



# ముంబయి--బెంగళూరుకు మరో వందేభారత్ స్లీపర్

- ◆ దసరా కానుకగా ప్రారంభించే అవకాశం
- ◆ వారానికి 6 రోజులు రైలు సేవలు
- ◆ రాత్రి 10 గంటలకు బెంగళూరు నుంచి బయల్దేరుతుంది
- ◆ మొత్తం ప్రయాణ సమయం 16 గంటలు
- ◆ ఏపీలో అనంతపురం, గుంతకల్లు హాల్ట్
- ◆ రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్‌లోనూ ఆగుతుంది

2 లో

సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికుల కోసం ఉద్దేశించిన వందేభారత్ స్లీపర్ రైలు మరో మార్గంలో త్వరలో అందుబాటులోకి రానుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, టెక్నాలజీ రాజధానిగా గుర్తింపు పొందిన బెంగళూరు మధ్య రెండో వందేభారత్ స్లీపర్ రైలు సేవలందించనుంది. దసరా కానుకగా ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కొత్త రైలుకు రైల్వే బోర్డు ఆమోదం తెలపగా.. ప్రారంభ తేదీపై త్వరలోనే స్పష్టత రానుంది.

# తెలంగాణలో నీటి గండం




- సాధారణం కంటే 17% వర్షపాతం లోటు
- 33 జిల్లాల్లో 18 జిల్లాల్లో వర్షాభావం
- రిజర్వాయర్లలో 331 టీఎంసీల నీటి లోటు
- చెరువుల్లో 40% పావువంతు కూడా నిండలేదు
- భూగర్భ జలాలు మరింత అడుగంటుతున్నాయి
- సాగు విస్తీర్ణం 15.55 లక్షల ఎకరాలు తగ్గింది
- రాబోయే నెలల్లో తాగునీటి టెన్షన్?
- కరువు ముప్పుపై ప్రభుత్వానికి పరీక్ష




# సంతోషీమాత ఆలయంపై దాడి.. బీజేపీ రాష్ట్ర చీఫ్ ఫైర్

**హైదరాబాద్:**
దిల్‌సుఖ్ నగర్‌లోని సంతోషీమాత ఆలయంపై జరిగిన దాడిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. సంతోషీమాత ఆలయాన్ని సందర్శించిన ఆయన పూజారులు, భక్తులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పూజలు జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి ఆలయంలోకి చొరబడి అమ్మవారి విగ్రహంపై కర్రతో దాడి చేశాడు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ ఘటనల వెనుక ఒకే తరహా ప్యాటర్న్ కనిపిస్తోంది.

# పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?




తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2012లో టైగర్ జోన్ ఏర్పాటు చేసి పులుల కోసం ఆవాసం సిద్ధం చేస్తున్నా.. దశాబ్దానికి పైగా గడిచినా పులుల సంచారం ఆశించిన స్థాయిలో లేదని స్థానికులు అంటున్నారు.

మిగతాద్ది 2 లో

# తెలంగాణలో నీటి గండం.. తగ్గిన వానలు, అడుగంటుతున్న జలాలు

తెలంగాణలో వానాకాలం ముగిసినా నీటి టెన్షన్ మొదలైంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయి. రిజర్వాయర్లలో నీటి నిల్వలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గగా.. చెరువులు నిండక భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సాగు, తాగునీటి అవసరాలపై రాబోయే నెలల్లో ఆందోళన నెలకొనే పరిస్థితి కనిపిస్తోంది.

వానాకాలం వెళ్లిపోయింది. కానీ తెలంగాణలో నీటి టెన్షన్ మొదలైంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి వానలు ఆశించినంతగా పడలేదు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా పడాల్సిన వానతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో ఏకంగా 18 జిల్లాలు వర్షాభావంలోనే ముగిశాయి. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

▪ **వాన లెక్కలోనే లోటు**

రాష్ట్రం మొత్తానికి లెక్క వేస్తే వాన కొంత పడినట్టే కనిపిస్తుంది. కానీ పల్లెకు వెళ్లి చూస్తే అసలు కథ తెలుస్తుంది. ఒక చోట వాన పడితే, మరోచోట చినుకు కూడా సరిగ్గా పడలేదు. ఒక్క చెట్టు నీడతో అడవి చల్లబడుతుందా అన్న తీరులో కొన్ని ప్రాంతాల్లో పడిన వాన రాష్ట్రం మొత్తం లోటును పూడ్చలేకపోయింది. 2023లో తెలంగాణలో 861 మి.మీ. వర్షం పడింది. అది సాధారణం కంటే 17 శాతం ఎక్కువ. ఇప్పుడు మాత్రం సాధారణ వర్షపాతం కంటే 17 శాతం లోటు నమోదైంది. రెండేళ్లలోనే వాన లెక్క తలకిందులైంది.

▪ **ప్రాజెక్టుల్లో నీటి లెక్క**

ఇక అసలు చిక్కు నీళ్ల దగ్గర మొదలవుతుంది. సెప్టెంబర్ 30 నాటికి కృష్ణా, గోదావరి పరిధిలోని తెలంగాణ రిజర్వాయర్లలో కలిపి సుమారు 503 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఈ నిల్వ 835 టీఎంసీలకు పైగా ఉంది. అంటే ఏడాదిలో దాదాపు 331 టీఎంసీల తేడా కనిపిస్తోంది. కృష్ణా బేసిన్‌లో ఈసారి 323 టీఎంసీలకు పైగా నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 583 టీఎంసీలకు పైగా ఉంది. గోదావరి బేసిన్‌లోనూ ఈసారి సుమారు 180 టీఎంసీలు ఉంటే.. గత ఏడాది 252 టీఎంసీలకు పైగా నిల్వ ఉంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ లెక్కలు చూస్తే నీటి కొరత మరింత స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీశైలంలో గతేడాది 153.56 టీఎంసీలు ఉంటే.. ఈసారి 61.65 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో గతేడాది 174.25 టీఎంసీలు ఉంటే.. ఈసారి 44.89 టీఎంసీలకు పడిపోయింది.

▪ **చెరువులు నిండక బోర్లపై భారం**

తెలంగాణలో దాదాపు 44 వేల చెరువులు ఉన్నాయి. వాటిలో దాదాపు 40 శాతం చెరువులు పావు వంతు కూడా నిండలేదని ప్రభుత్వం తెలిపింది. చెరువు నిండితే బోరుకు ఊపిరి. చెరువు ఎండితే పల్లెకు కష్టం. చెరువు నిండితే ఊరు నిండినట్టే అనే పాత మాట ఇప్పుడు మళ్లీ గుర్తుకొస్తోంది. చెరువుల్లో నీరు లేకపోతే భూగర్భ జలాలు కూడా పెరగవు. సెప్టెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు లోతు 11.24 మీటర్లకు చేరింది. నెల మొదట్లో అది 7.52 మీటర్లుగా ఉంది. అంటే నెల రోజుల్లోనే నీటి మట్టం గణనీయంగా దిగింది. బోరు లోతు పెరిగితే మోటారు ఖర్చు పెరుగుతుంది. డీజిల్‌తో నీళ్లు తోడితే రైతు ఖర్చు మరింత పెరుగుతుంది. వాన కోసం ఆకాశం వైపు, నీళ్ల కోసం బోరు వైపు చూస్తున్న పరిస్థితి ఏర్పడింది.

▪ **సాగు నీళ్లేవి?**

ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 123.74 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. గత ఏడాది ఇదే సమయంలో 139.29 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. అంటే దాదాపు 15.55 లక్షల ఎకరాలు తగ్గాయి. వరి సాగు కూడా గత ఏడాదితో పోలిస్తే దాదాపు 18 శాతం తగ్గింది. నీరు పుష్కలంగా ఉండే పంటల నుంచి తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. రైతు పరిస్థితి మాత్రం లెక్కల్లో కనిపించినంత తేలిక కాదు. విత్తనం వేసి పంట పెంచాడు. మధ్యలో వాన ముఖం చాటేస్తే పెట్టుబడి పోతుంది. బోరు నీటితో కాపాడాలంటే మరో ఖర్చు. నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట చేతికి రాకపోతే రైతు చేతిలో మిగిలేది అప్పే.

▪ **తాగునీటి టెన్షన్ మొదలవుతుందా?**

ఇక తాగునీటి లెక్క కూడా ఇప్పుడు కీలకంగా మారింది. హైదరాబాద్‌కు నీరు అందించే సింగూర్ వంటి వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. సరఫరా కొనసాగుతున్నా రాబోయే నెలల్లో నిల్వలు తగ్గితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అంటే సమస్య రైతు పొలంలోనే కాదు. ఇంటి కుండ దగ్గర కూడా ఉంది. సాగుకు నీళ్లు కావాలి. పల్లెకు తాగునీరు కావాలి. పట్టణాలకు నీరు కావాలి. నీరు తగ్గినప్పుడు ముందు ఎవరి అవసరం తీరాలి అన్నదే అసలు సవాల్.

▪ **సర్కార్ ముందున్న పరీక్ష**

ఇందుకే ప్రభుత్వం ఇప్పుడు ఆల్‌పార్టీ సమావేశానికి సిద్ధమవుతోంది. ఎల్‌నినో ప్రభావం, వర్షాల లోటు, కరువు పరిస్థితులపై అన్ని పార్టీల సలహాలు తీసుకోనుంది. కేబినెట్ సబ్‌కమిటీ కూడా పరిస్థితిని అధ్యయనం చేయనుంది. కానీ పల్లెకు కావాల్సింది సమావేశాలు కాదు. నీళ్లు. రైతుకు కావాల్సింది మాటలు కాదు. పంటకు నీరు. ఇంటికి కుళాయి వస్తుందన్న నమ్మకం కావాలి. బోరు ఎండిపోతుందేమో అన్న భయం పోవాలి. ముందు జాగ్రత్తే మేలు అన్న తీరులో ఇప్పుడు నీటి లెక్క ముందే వేసుకోవాల్సిన సమయం. వానాకాలం ముగిసింది. రిజర్వాయర్లలో నీళ్లు గత ఏడాదికంటే చాలా తక్కువగా ఉన్నాయి. చెరువుల్లో నిల్వలు తగ్గాయి. భూగర్భ జలాలు దిగుతున్నాయి. సాగు విస్తీర్ణం తగ్గింది. వాన తగ్గింది. నీళ్లు తగ్గాయి. ఇప్పుడు ప్రభుత్వానికి అసలు పరీక్ష మొదలైంది. తెలంగాణలో కరువు తలుపు తడుతోందా అన్న ప్రశ్నకు లెక్కలు మాత్రం గట్టిగానే హెచ్చరిస్తున్నాయి.

## రాహుల్ గాంధీకి హరీష్ లేఖ

మొదటిపేజీ తరువాయి

ఏఐసీసీ నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి రాహుల్ గాంధీకి హరీష్ లేఖ రాశారు. ఈ ప్రైవేటీకరణ అంశంపై రాహుల్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. టీజీ-ట్రాన్స్‌కో, టీజీ-జెన్‌కో, సింగరేణి, డిస్కంల ప్రైవేటీకరణకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు.

కాంగ్రెస్ జాతీయ విధానం ఢిల్లీలో ఒకలా.. తెలంగాణలో మరోలా ఎందుకు? అని ప్రశ్నించారు హరీష్, కాంగ్రెస్ మేనిఫెస్టో, రాయ్‌పూర్ ఆర్థిక తీర్మానాలను తెలంగాణ ప్రభుత్వం పాటిస్తుందా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు నిర్మించిన ప్రజా ఆస్తులను రేవంత్ ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు.

## ముంబయి--బెంగళూరుకు మరో వందేభారత్ స్లీపర్

మొదటిపేజీ తరువాయి

ముంబయి- బెంగళూరు వందేభారత్ స్లీపర్ రైలు వారానికి ఆరు రోజులు నడవనుంది. బెంగళూరు నుంచి సోమవారం మినహా, ముంబయి నుంచి మంగళవారం మినహా ఈ రైలు ప్రయాణికులకు సేవలందించనుంది. ప్రతి రోజూ రాత్రి 10 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ముంబయి నుంచి రాత్రి 10.30 గంటలకు బయల్దేరే ఈ స్లీపర్ రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరు చేరుతుంది. మొత్తం 16 గంటల సమయం పడుతుంది.

**ఆగే స్టేషన్లు ఇవే:** బెంగళూరు -ముంబయి వందేభారత్ స్లీపర్ రైలు మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో ఆగుతుంది. వీటితో పాటు రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్ స్టేషన్లలో హాల్ట్ ఉంటుంది. ప్రస్తుతం ముంబయి- బెంగళూరు నగరాల మధ్య ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా.. దాదాపు 22 గంటల ప్రయాణ సమయం పడుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలు ఈ ఏడాది జనవరిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..

మొదటిపేజీ తరువాయి

తలసాని. అక్కడ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడిన సందర్భంలో ఓటర్లు కూడా ప్రతిపక్ష పార్టీ పట్టం కడతారన్నారు. ఖైరతాబాద్ నియోజవర్గం అనేది ప్రత్యేకమైన నియోజకవర్గమన్నారు తలసాని. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తలసాని మాట్లాడుతూ.. సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటన ద్వారా ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు.

'సీఎం రేవంత్ సిరిసిల్ల పోయాడు.. సిద్దిపేట పోత అంటున్నాడు.. తర్వాత మేము కొడంగల్‌లో సభ పెడతాం. రానున్న రోజుల్లో కరెంట్ కోతలు తీవ్రంగా రానున్నాయి. దేశ రాజకీయాల్లో సెంటిమెంట్ చాలా పని చేస్తోంది. మొన్న మాక్ అసెంబ్లీ పెడితే ఏం జరిగింది చూశాం. మాజీ ముఖ్యమంత్రి ఇంటి మీదకు భూ సర్వే కు పంపిస్తారా?, కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి ఎంపీలు వెళతారా?' అని ప్రశ్నించారు.

## ధైర్యసాహసాలను తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభినందించారు.

మొదటిపేజీ తరువాయి

**శుక్రవారం లోక్‌భవన్‌లో మాట్లాడుతూ..**

విమానం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న క్షణాల్లోనూ కెప్టెన్ అప్రమత్తత, సమయస్ఫూర్తితో వ్యవహరించారని గవర్నర్ పేర్కొన్నారు. కేవలం 30 సెకన్లు ఆలస్యమైనా పరిస్థితి మరింత విషమంగా మారేదన్నారు. అసాధ్యమనుకున్న పరిస్థితిని తన ధైర్యంతో సాధ్యంగా మార్చి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారని ప్రశంసించారు.

కెప్టెన్ స్మిత్ మచ్చుర్ చూపిన తెగువ, మానవతా దృక్పథం భారతదేశానికి గర్వకారణమని గవర్నర్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తూ.. కెప్టెన్ సంపూర్ణ ఆరోగ్యంతో మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

మొదటిపేజీ తరువాయి

అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలకు మహాత్మా గాంధీ వ్యతిరేకమని, గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, భాజపానే అన్నారు. ప్రస్తుతం ఉన్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ డూప్లికేట్ గాంధీ కుటుంబానిదేనని విమర్శించారు. రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణ రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో 32 వేల మంది ముస్లింలు ఉంటే కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆ పార్టీ నాయకులంటున్నారని, 2 లక్షల పైగా హిందువుల ఓట్లు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాకారం అవుతుందన్నారు.

## సంతోషీమాత ఆలయంపై దాడి.. బీజేపీ రాష్ట్ర చీఫ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలి. నిందితులకు మతిస్థిమితం లేదంటూ కేసులను పక్కదారి పట్టించొద్దు' పోలీసులను హెచ్చరించారు. నిజంగా మతిస్థిమితం లేకపోతే ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారో తేల్చాలన్నారు. ఆలయాల భద్రతపై ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని ఆలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే బాధ్యునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 'నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దు'

విజయ ఆయిల్ ఉత్పత్తులు తెలంగాణకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా అందుబాటులోకి రావాలని మంత్రి తుమ్మల అన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ విజయ్ బ్రాండ్‌కు మంచి మార్కెట్‌ను సృష్టించి, విజయ బ్రాండ్‌ను జాతీయ స్థాయి బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. విజయ ఆయిల్ ఉత్పత్తుల తయారీ, పంపిణీ, విక్రయ వ్యవస్థను మరింత బలోపేతం చేసి రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంత వినియోగదారుడికి ఉత్పత్తులు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల ఆయిల్‌పామ్ సాగు అవుతుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును 10 లక్షల ఎకరాలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం లక్ష ఎకరాల మేర ఆయిల్‌పామ్ సాగు విస్తరించాలని ఆకాంక్షించారు.

ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక పంట అయినందున రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే విధంగా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన ఆయిల్‌పామ్ గెలలను సేకరణ కేంద్రాల ద్వారా ఫ్యాక్టరీలకు తరలించి, సకాలంలో క్రషింగ్ చేసి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేసే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుకు అవసరమైన మొక్కలు, డ్రిప్ సకాలంలో రైతులకు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డ్రిప్ ఇరిగేషన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు కూడా డ్రిప్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆయిల్‌పామ్ దిగుమతులపై విధిస్తున్న దిగుమతి సుంకం విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని మంత్రి తుమ్మల కోరారు. దేశంలో వంటనూనెల అవసరాలను తీర్చే సామర్థ్యం తెలంగాణ రైతులకు ఉందని, రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరిస్తే దేశానికి అవసరమైన వంటనూనెల ఉత్పత్తిలో తెలంగాణ కీలక పాత్ర పోషించగలదని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా దిగుమతి విధానాలను రూపొందించాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలపై ఆధారపడి వరి సాగు చేయడం పట్ల జాగ్రత్త వహించాలని, రబీ సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు.

భూగర్భ జలాలను సంరక్షించేందుకు ఫామ్‌పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. వర్షపు నీటిని ఫామ్‌పాండ్లలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాల రీచార్జ్‌కు అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు నీటి సంరక్షణ చర్యలను చేపట్టి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయాన్ని కొనసాగించాలని సూచించారు.

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటకు మార్కెట్, ప్రాసెసింగ్, విక్రయ సదుపాయాలు కల్పించే విధంగా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, తెలంగాణను దేశంలోనే ప్రధాన ఆయిల్‌పామ్ ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని మంత్రి పేర్కొన్నారు.

విజయ్ బ్రాండ్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలని, విజయ ఉత్పత్తులను రాష్ట్ర సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా విస్తరించాలని మంత్రి తుమ్మల సూచించారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఆయిల్ ఫెడ్ ఎండీ యాస్మిన్ బాషా, రిటైర్డ్ ఐ.పి.ఎస్ శ్రీనివాస్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?

మొదటిపేజీ తరువాయి

పులుల సంరక్షణ పేరుతో తమపై ఆంక్షలు విధిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ జన్నారం ప్రాంతంలో నిరసనలు, దీక్షలు, బంద్‌లు చేపడుతున్నారు.

పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?

తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ మరోసారి వార్తల్లోకి వచ్చింది. పులుల సంరక్షణ కోసం టైగర్ జోన్ ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా.. ఆశించిన స్థాయిలో పులుల సంచారం కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అటవీశాఖ మాత్రం కవ్వాల్‌ను పులులకు అనువైన ఆవాసంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెబుతోంది. దీంతో టైగర్ జోన్‌పై స్థానికులు, అటవీశాఖ మధ్య విభేదాలు ముదురుతున్నాయి.

**2012లో టైగర్ జోన్ ఏర్పాటు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జన్నారం కేంద్రంగా 2012లో కవ్వాల్ టైగర్ జోన్ ఏర్పాటు చేశారు. మొత్తం 892 చదరపు కిలోమీటర్ల కోర్ ఏరియా, 1,119 చదరపు కిలోమీటర్ల బఫర్ ఏరియాతో టైగర్ రిజర్వ్‌ను ప్రకటించారు. పులులకు అనువైన ఆవాసాన్ని సిద్ధం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పలు సంరక్షణ చర్యలు చేపట్టారు. అడవిలో వన్యప్రాణులకు ఆహారం, నీరు అందుబాటులో ఉండేలా గడ్డి క్షేత్రాలు, నీటి కుంటలు, చెక్‌డ్యాంలను ఏర్పాటు చేశారు.

**పులి కోసం.. వన్యప్రాణులకు ఆహారం, నీటి వసతులు**

పులులకు ప్రధాన ఆహారంగా ఉండే శాఖాహార వన్యప్రాణుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టారు. అడవిలో పచ్చిక బయళ్లను అభివృద్ధి చేయడంతో పాటు నీటి వనరులను పెంచారు. అటవీ భూముల చుట్టూ కందకాలు కూడా ఏర్పాటు చేశారు. టైగర్ రిజర్వ్ పరిధిలోని గ్రామాల పునరావాసంలో భాగంగా మైసంపేట, రాంపూర్ గ్రామాలను కొత్తమద్దిపడగకు తరలించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇన్ని చర్యలు చేపట్టినా.. కవ్వాల్‌లో ఆశించిన స్థాయిలో పులుల సంచారం లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**'పులి లేనప్పుడు ఆంక్షలు ఎందుకు?'**

టైగర్ జోన్ ఏర్పాటై దశాబ్దానికి పైగా గడిచినా తమ ప్రాంతంలో పులుల జాడ కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అలాంటప్పుడు పులుల సంరక్షణ పేరుతో తమపై ఆంక్షలు విధించడం, అభివృద్ధి పనులకు ఇబ్బందులు కలిగించడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కవ్వాల్ ప్రాంతం పులుల ఆవాసానికి అనువైనది కాదని కొందరు స్థానికులు వాదిస్తున్నారు. పులుల పేరుతో గత కొన్నేళ్లుగా జన్నారం మండల అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపిస్తున్నారు. టైగర్ జోన్‌ను వ్యతిరేకిస్తూ స్థానికులు దీక్షలు, నిరసనలు, బంద్‌లు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జన్నారం పట్టణ బంద్ కూడా చేపట్టారు.

**మానవ సంచారమే సమస్య అంటున్న అటవీశాఖ**

మరోవైపు అటవీశాఖ మాత్రం స్థానికుల వాదనతో విభేదిస్తోంది. కవ్వాల్‌లో పులులు సంచరించకపోవడానికి పలు పర్యావరణ, మానవ జోక్య కారణాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా అడవిలో మానవ సంచారం పెరగడం, వాహనాల రాకపోకలు, నిరంతర అలజడి వంటి అంశాలు పులుల సంచారాన్ని ప్రభావితం చేస్తున్నాయని అధికారులు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా గతంలో టైగర్ జోన్ పరిధిలో రాత్రివేళ రాకపోకలను నియంత్రించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ నిర్ణయం వెనక్కి తీసుకున్నారు.

**తడోబా నుంచి పులుల తరలింపు?**

కవ్వాల్‌లో పులుల సంఖ్యను పెంచేందుకు మహారాష్ట్రలోని తడోబా ప్రాంతం నుంచి పులులను తరలించే ప్రతిపాదనపై అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పులులను కవ్వాల్‌కు తీసుకొచ్చి వాటికి అనువైన ఆవాసాన్ని కల్పించాలన్నది అటవీశాఖ ఉద్దేశంగా ఉంది. అయితే ఈ ప్రతిపాదనపై స్థానికుల స్పందన ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది.

**టైగర్ జోన్ కొనసాగుతుందా?**

ఒకవైపు పులుల సంరక్షణ కోసం టైగర్ జోన్ కొనసాగించాలన్నది అటవీశాఖ వైఖరి. మరోవైపు పులుల జాడే లేని ప్రాంతంలో టైగర్ జోన్ పేరుతో తమపై ఆంక్షలు విధించొద్దంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే నిరసనలు తీవ్రతరం కావడంతో కవ్వాల్ టైగర్ జోన్ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. పులుల సంరక్షణ, అటవీ పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికుల జీవనోపాధి, అభివృద్ధి అవసరాలను ఎలా సమన్వయం చేస్తారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

## ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సమస్యను తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆర్టీసీ,మెట్రో కామన్ పాస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

◆ **కామన్ పాస్‌లోకి ఆటో సేవలు**

భవిష్యత్తులో ఆటో రిక్షా సేవలను కూడా కామన్ పాస్ పరిధిలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని సంజయ్ జాజు తెలిపారు. ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో సేవలను మరింత విస్తరించి, సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

◆ **మీ-సేవ ద్వారా కామన్ పాస్**

2011లో ప్రారంభమైన మీ-సేవ కేంద్రాల ద్వారా ప్రస్తుతం దాదాపు 400 రకాల సేవలను అందిస్తున్నామని సీఎస్ తెలిపారు. ఇకపై మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా మెట్రో,ఆర్టీసీ కామన్ పాస్‌లను జారీ చేసే సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగర ప్రజలకు ప్రజా రవాణా మరింత సులభంగా, అందుబాటులో ఉండేలా ఆర్టీసీ, మెట్రో రైల్ సంస్థలు సమన్వయంతో ముందుకు సాగుతాయని సంజయ్ జాజు తెలిపారు.

## ప్రయాణికులకు బిగ్ షాక్.. తెలంగాణలో పెరిగిన ఆటో ఛార్జీలు

మొదటిపేజీ తరువాయి

ఆటోలో ప్రయాణం ప్రారంభించిన తొలి 1.6 కిలోమీటర్లకు గాను కనీస ఛార్జీని రూ.30గా ప్రభుత్వం నిర్ణయించింది. తొలి 1.6 కిలోమీటర్ల తర్వాత ప్రయాణించే ప్రతి అదనపు కిలోమీటర్‌కు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ లేదా ఇతర కారణాల వల్ల ఆటో ఆగి ఉన్నప్పుడు నిమిషానికి 75 పైసల చొప్పున వెయిటింగ్ ఛార్జీని ఖరారు చేశారు. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రయాణించే ప్రయాణికులు సాధారణ ఛార్జీపై అదనంగా 50 శాతం అదనపు ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది.

**లగేజీ నిబంధనలు ఇవే**

ఆటోలో ప్రయాణిం చేటప్పుడు వెంట ఉండే లగేజీకి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలను పొందుపరిచింది. ప్రయాణికుడు తన వెంట సాధారణంగా ఉండే బ్రీఫ్‌కేస్, హ్యాండ్ బ్యాగ్‌లను ఉచితంగా తీసుకెళ్లవచ్చు. వీటి మినహా ఇతర పెద్ద ప్యాకేజీలు, లగేజీ ఉంటే వాటికి కిలోమీటరుకు 50 పైసల చొప్పున అదనపు ఛార్జీ వర్తిస్తుంది. ఆటోలో తీసుకెళ్లే లగేజీ గరిష్ఠ పరిమితిని 100 కిలోలుగా పరిమితం చేశారు.

**డిజిటల్ మీటర్ల సవరణకు గడువు**

ప్రభుత్వం ఖరారు చేసిన ఈ కొత్త ఛార్జీలకు అనుగుణంగా ఆటోల్లోని డిజిటల్ మీటర్లను సవరించు కోవడానికి ఆటో డ్రైవర్లు,యజమానులకు మూడు నెలల గడువు ఇచ్చారు. అలాగే ప్రయాణికులకు పాత, కొత్త ఛార్జీల వివరాలు స్పష్టంగా తెలిసేలా ఆటోల్లో విధిగా ఫేర్ కార్డులను ప్రదర్శించాలని అధికారులు స్పష్టం చేశారు.

# 33 ఏళ్ల సేవకు వీడ్కోలు.. వాలే నందయ్య పదవీ విరమణ

**హనుమకొండ అక్టోబర్ 02(జనసముద్రం)**

కాకతీయ యూనివర్సిటీలో 33 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన శ్రీ వాలే నందయ్య బుధవారం పదవీ విరమణ చేశారు. సెప్టెంబర్ 30న కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ హాల్లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ రామచంద్ర అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ వాలే నందయ్య కాకతీయ యూనివర్సిటీలో తొలుత జువాలజీ విభాగంలో స్టోర్ కీపర్‌గా ఉద్యోగంలో చేరి, అనంతరం మైక్రోబయాలజీ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా సేవలందించారు. సుదీర్ఘకాలం యూనివర్సిటీకి సేవలందించిన అనంతరం ఆయన



పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. వాలే నందయ్య పదవీ విరమణ పొందడం బాధాకరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనివార్యమన్నారు. ఆయన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం కూడా యూనివర్సిటీకి ఆయన సలహాలు, సూచనలు అవసరమని తెలిపారు. వాలే నందయ్య మిత్రుడు, శ్రేయోభిలాషి, హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు ఆయనను పదవీ విరమణ సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలే నందయ్య శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ కుమార్, మఠం రాజేష్, ఉమేష్, ఉమా, గిరిజ, సూర్యతో పాటు వాలే నందయ్య కుటుంబ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ సహచర ఉద్యోగులు పాల్గొని ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో స్వచ్ఛ హాస్పిటల్

- సేవా సంకల్ప్ అభియాన్‌లో స్వచ్ఛ హాస్పిటల్
- ఎల్కతుర్తి పీహెచ్‌సీలో శుభ్రత కార్యక్రమం:శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి అక్టోబర్ 02 (జనసముద్రం)**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో శుక్రవారం "స్వచ్ఛ హాస్పిటల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పీహెచ్‌సీ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రమైన



వాతావరణం ఉండటం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపాటి మధుకర్, కుడితాడు చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిదురాల వెంకటేష్, కంచర్ల శంకరయ్య, ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, రగోతం రెడ్డి, నాంపల్లి మమత అశోక్, కోడం రమేష్, గణేష్ శ్రీనివాస్, ఠాకూర్ శ్యామ్ సింగ్, కొమ్మ నిరంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనుకుంట్ల రమాచారి, చీరాల రంజిత్ కుమార్, కొమ్మిడి లచ్చిరెడ్డి, హింగే దేవరావు, బిట్ల లింగయ్య, గూడెల్లి శ్రీనివాస్, పెరుగు మధు, పోలు బిక్షపతి, గొర్రె ప్రవీణ్, చిన్న మాధవ్ రావు, పంద్రాల రాజయ్య, తాడూరి నరేంద్ర చారి, గన్నబోయిన నాగరాజు, పోలు శివసేన తదితరులు పాల్గొన్నారు.

# దేవత్‌పల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ ఆశయాలే ఆదర్శం ముదిగొండ ఏసు

**జనసముద్రం న్యూస్ ।నల్లగొండ।నాంపల్లి ।దేవత్ పల్లి । అక్టోబర్ 2**

దేవత్‌పల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ముదిగొండ ఏసు



మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం అహింస శాంతి సోదరభావం మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి గ్రామంలో ఐక్యత పరిశుభ్రత సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములై పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ గ్రామ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు వివిధ వార్డుల సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మహిళలు యువకులు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో పరిశుభ్రత పచ్చదనం ప్రజల మధ్య సోదరభావం సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛమైన శాంతియుతమైన సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఏసు అన్నాడు మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు

# గాంధీ జయంతి సందర్భంగా వెల్దండలో ప్రత్యేక గ్రామ సభ

**వెల్దండ,అక్టోబర్,03(జనసముద్రం న్యూస్)**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వెల్దండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభను ఘనంగా నిర్వహించారు.

ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని



కోరారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర అంశాలపై సభలో చర్చించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజు, మండల పశువైద్యాధికారిణి వనజ, పంచాయతీ కార్యదర్శి ఎ.గిరి గౌడ్ ,వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, పసునోజు వాణి పురుషోత్తం, గోసుల కొండల్, గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్, మారేపల్లి మంజుల శ్రీను,జంగిలి సునీత,ఆనంద్,పిల్లిదేవేందర్,బాదేపల్లి రమేష్, రేవల్లి మానస రాజు ,ఎస్ శేఖర్,రవీందర్ రెడ్డి, ఎండి రషీద్, భారత్ గౌడ్,కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామానాయక్ తండలో వికసిత్ భారత్ గ్రామసభ

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 2:**

నామానాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ వడ్త్యా రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్--వీబీజీ రామ్‌జీ బడ్జెట్ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాలు మౌలిక వసతుల కల్పన చేపట్టాల్సిన అభివృద్ధి పనులు భవిష్యత్ ప్రణాళికలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామస్థుల నుంచి వచ్చిన సూచనలు



అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికను రూపొందించాల్సిన అవసరంపై చర్చించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ప్రతి ఒక్కరి సూచనలు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ సమస్యలు ప్రజల అవసరాలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని గ్రామ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో సూచించారు.

ఈ గ్రామసభలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# ఘనంగా గాంధి జయంతి వేడుకల్

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన . కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి.



మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ. మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహోన్నత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ ప్రచారం కోసం సొంత డబ్బా భజనలు వదిలి. ప్రజల కోసం పనిచేయండి.

**బొద్దింకల ద్వారా తయారవుతున్న చిప్స్ అమ్మకాలను అరికట్టేలా చూడండి. తద్వారాఅమాయక ప్రజల ఆరోగ్యాలు కాపాడండి.**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 2బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ప్రచారం కోసం వెంపర్లాడుతున్న సీజేపీ కాక్రోచ్ జనతా పార్టీ తమ ప్రచారం కోసం చేసుకునే సొంత పనులు ప్రక్కకు పెట్టి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని బడుగు బలహీన వర్గాల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అనేక వ్యాధులతో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోలేక కోట్లాదిమంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకువెళ్లి, డాక్టర్లు రిఫర్ చేసే టెస్టులు చేయించుకునే ఆర్థిక స్తోమత లేక, ఏం చేయాలో పాలు పోక అధిక వడ్డీలకు అప్పులు చేసి అధిక రేట్లతో ఉన్న ఎమ్మార్పీ మందులు కొనివైద్యం చేయించుకుంటున్నారు. జీవనాధారమైన మందులు ఎమ్మార్పీ పేరుతో అధిక రేట్లకు అమ్ముతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడాన్ని అత్యున్నత న్యాయస్థానం కూడా ప్రశ్నించి ప్రభుత్వానికి సూచనలు చేయడం కూడా జరిగింది. కోట్లాదిమంది ప్రజలకు ఉపయోగపడే జీవనాధారమైన మందుల విషయంలో కాక్రోచ్.జనతా పార్టీ ఉద్యమాలు చేసి ఎమ్మార్పీ పేరుతో అత్యధిక రేట్లకు విక్రయిస్తున్న మెడికల్స్ తయారీ కంపెనీలపై చర్యలు తీసుకునే విధంగా ఉద్యమించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అలాగే తమ ఆర్థిక ప్రయోజనాల కోసం బొద్దింకల శరీరాలతో అనేక రకాల చిప్స్ లు తయారుచేసి ప్రజలకు అంటగట్టి కొత్త కొత్త వ్యాధులు రావడానికి కారణమవుతున్న బొద్దింకల (చిప్స్) వ్యాపారులపై చర్యలు తీసుకునే విధంగా బొద్దింకల జనతా పార్టీ ఉద్యమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జై జవాన్ జై కిసాన్ సృష్టికర్త మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మ గాంధీ లజయంతి సందర్భంగా ఆ మహనీయు లకు ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలం దరం ఘన నివాళులు సమర్పిద్దాం.

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 2 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

మన దేశం కోసం తమ సర్వస్వం త్యాగం చేసిన భారతీయ వీర జవాన్లకు, దేశం కరువుతో ఇబ్బందులు పడుతున్న సమయంలో కోట్లాదిమంది భారతీయులకు తమ కష్టంతో ఆకలి తీర్చిన రైతన్నలకు గుర్తింపుగా జై జవాన్ జై కిసాన్ నినాదంతో ఇరువురి రుణం మనం తీర్చుకోవాలని ఎలుగెత్తి చాటిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గారికి తెలుగు ప్రజలందరి తరపున ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ తెలిపారు.

పంచాయతి వార్డు మెంబర్ సైతం తన వాహనంగా కారు మెయింటైన్ చేస్తున్న మనదేశంలో, భారత ప్రధాన మంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించిన లాల్ బహదూర్ శాస్త్రికి సొంత కారు లేకపోవడం మాజీ ప్రధాని శాస్త్రి గారి నిజాయతీకి నిదర్శనంగా నిలుస్తోంది.




కేవలం దేశ సౌభాగ్యం కోసం నిరంతరం కృషిచేసిన త్యాగధనులు మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆ మహనీయుని బాటలో నేటి యువతరం నడవాలని ప్రజలుకోరుతున్నారు.

అలాగే జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీజీగారికి శ్రద్ధాంజలి ఘటి స్తున్నట్లు రవికుమార్ తెలిపారు.

# ఇందిరానగర్‌లో గ్రామ సభ: ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**ఎల్కతుర్తి అక్టోబర్ 02 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఏ.డీ ఆదిరెడ్డి, అగ్రికల్చర్ ఏఈఓ పూర్ణచందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.డీ ఆదిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ప్రోత్సహించడం ద్వారా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు, సలహాలను పాటిస్తూ పంటల ఎంపిక, సాగు విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజు, ఉపసర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, కడారి విమేజా, పంచాయతీ కార్యదర్శి గబ్బేటి స్వామి, అంగన్వాడీ టీచర్ ఏడ్ల రజిత, మహిళా సంఘం సీఏ తాడూరి సుమలత, రేషన్ డీలర్ కడారి రాజారాం, ఆశా వర్కర్లు కడారి మాధవి, రాజేశ్వరి, శ్యామల, సాత్తూరి



ఐలయ్య, గొర్రె శ్రీనివాస్, తిరుపతి, సాయికుమార్, బొంకురి ప్రవీణ్, సిబ్బంది కృష్ణాకర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# చల్లవనికుంటలో ఘనంగా గాంధీజీ జయంతి

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి ।చల్లవనికుంట । అక్టోబర్ 2**

చల్లవనికుంట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు సత్యం అహింస శాంతి స్వచ్ఛత వంటి మహోన్నత ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ



చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

# బిలోలిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**లోకేశ్వరం, అక్టోబర్ 2 (జన సముద్రం):**

లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ టీ. నివేదిత రాజశేఖర్‌రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన



అహింస, సత్యాగ్రహ మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల నిర్వహణ,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2, 2026:**





గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించి చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఈ గ్రామసభలలో గ్రామాభివృద్ధి, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకానికి సంబంధించిన నూతన మార్గదర్శకాలు, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గతంలో ఉపాధి హామీ పథకంగా అమలైన కార్యక్రమం ప్రస్తుతం వీబీ-జీ రామ్‌జీ పథకం కింద అమలవుతోందని తెలిపారు. గ్రామసభలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పనుల నిర్వహణకు అవసరమైన తీర్మానం చేయాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని వాటర్ హార్వెస్టింగ్, చెక్‌డ్యామ్‌లు, ఫీడర్ ఛానళ్ల శుభ్రత, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ భవనం వద్ద వర్షపు నీటిని సంరక్షించే నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, ఇంటి నుంచి వెలువడే వాడుక నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల పారిశుద్ధ్యంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని వివరించారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయం లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు సమకూరుతాయని, నిధులను గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ఉపాధి, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, జీవనోపాధి మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామసభల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.

అనంతరం వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. సుమారు 14.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గోదావరి పుష్కర ఘాట్, సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే అభివృద్ధి పనులు, సి సి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనకు సంబంధించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. వి బి జి రామ్ జి పథకంలో గుర్తించిన 375 రకాల పనులలో గ్రామానికి అవసరమైన పనులను గ్రామసభ ద్వారా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ప్రణాళిక రూపొందించాలని, ఉపాధి కల్పనతో పాటు గ్రామంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణ, నీటి నిల్వలు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టేకుమట్ల, వేలాల సర్పంచ్ లు బల్ల వెంకటేష్, దేగ స్వప్న, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు.

# మురిమడుగు గ్రామంలో ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలనీ సిపిఐ ఏం డిమాండ్

**జనసముద్రం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి**



అక్టోబర్ 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మురిమడుగు గ్రామంలో 1980 నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాల జీవనాన్ని చిన్నాభిన్నం చేయడం సరికాదు

ఆందోళన చేస్తున్న ప్రజలకు సీపీఐ ఎం నాయకుల సంఘీభావం మురిమడుగు

మురిమడుగు గ్రామంలో అటవీ శాఖ అధికారులు చేపడుతున్న ట్రెంచ్ తవ్వకాల వల్ల దశాబ్దాలుగా అక్కడ నివాసం ఉంటున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాల జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోందని ప్రజల నివాసాలు మరియు జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే విధంగా చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు మురిమడుగు గ్రామంలో 1980 సంవత్సరం నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాలు తమ జీవనోపాధిని కొనసాగిస్తూ అక్కడే జీవిస్తున్నారని నాయకులు తెలిపారు. అలాంటి ప్రజల నివాసాలు, రాకపోకలు, జీవనోపాధికి ఇబ్బందులు కలిగే విధంగా అటవీ అధికారులు ట్రెంచ్‌లు తవ్వడం సమంజసం కాదన్నారు అటవీ పరిరక్షణ పేరుతో గ్రామాల్లో తరతరాలుగా నివసిస్తున్న పేద ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేయడం సరికాదని అన్నారు అటవీ సంరక్షణతో పాటు అక్కడ నివసిస్తున్న ప్రజల చట్టబద్ధమైన హక్కులు, జీవనోపాధి, నివాస భద్రత కూడా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ట్రెంచ్ తవ్వకాల వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజలు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు

ఈ నేపథ్యంలో ఆందోళన చేస్తున్న మురిమడుగు గ్రామ ప్రజలను సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా నాయకులు కనికరం అశోక్, కొండగొర్ల లింగన్న, తొడసం శంబు ఆత్రం బాపురావు సోని లక్ష్మణ్ తదితరులు సందర్శించి వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా పనులు చేపట్టడం వల్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి గ్రామస్తులతో చర్చించి వారి అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే ఏదైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు 1980 నుంచి అక్కడ నివసిస్తున్న కుటుంబాల పరిస్థితి, వారి నివాసాలు జీవనోపాధి రాకపోకలు మరియు అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని అన్నారు

సీపీఐ ఎం డిమాండ్లు

మురిమడుగు గ్రామంలో జరుగుతున్న ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి

1980 నుంచి అక్కడ నివసిస్తున్న ఎస్సీ కుటుంబాల నివాస జీవనోపాధి పరిస్థితులను అధికారులు పరిశీలించాలి గ్రామ ప్రజలతో అధికారులు ప్రత్యక్షంగా చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలి

ప్రజల రాకపోకలు నివాసాలు, జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే చర్యలను నిలిపివేయాలి అటవీ హక్కులు మరియు ఇతర చట్టబద్ధమైన హక్కులపై గ్రామ ప్రజలకు స్పష్టత కల్పించాలి సమస్య పరిష్కారం అయ్యే వరకు గ్రామంలో బలవంతపు చర్యలు చేపట్టకూడదు ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి సీపీఐ ఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా కమిటీలు సభ్యులు మరియు జన్నారం మండల నాయకులు పాల్గొన్నారు

# గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2, 2026:**



జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయమని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆచరణీయ సిద్ధాంతాలను అనుసరించి స్వతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను పాటించాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గణంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు ఆర్కే పూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కుకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 3**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ మరియు ఆల్విన్ కాలనీ ఫేజ్ 2 కాలనీలలో గాంధీ విగ్రహాల వద్ద మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాస రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్లు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత, దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ..మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప మహానుభావుడు అని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎల్లవేళలా అనుసరణీయమని తెలిపారు. దేశ పురోగతికి ఆయన అందించిన సేవలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికిపుచ్చుకోవాలని, నేటి యువత ఆయన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని

పి ఏ సి చైర్మన్ గాంధీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2, 2026:**



సమాచార హక్కు చట్టం--2005ను మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

**-బతకమ్మ బిడే బొడ్డెమ్మ**

**--బొడ్డెమ్మ పండుగలో బాలికల దే సందడి**

**--తెలంగాణలో ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు**

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 2:**

**( కోహెడ ప్రసాదరావు)**



తెలంగాణప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ప్రాశస్త్యం కలిగి ఉన్న బొడ్డెమ్మ వేడుకలు శుక్రవారంతో ఆరంభమయ్యాయి. ప్రతి సంవత్సరము భాద్రపద బహుళ సప్తమి నుండి అమావాస్య వరకు ఈ వేడుకలు జరుగుతాయి. ఈ సంవత్సరం శుక్రవారం నుండి ఈనెల పదవ తారీకు వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. మహాలయ అమావాస్య రోజున బొడ్డెమ్మను సాగనంపి బతకమ్మ పండుగను ఆరంభించడం తెలంగాణలో సంప్రదాయంగా వస్తుంది. అత్యంత పవిత్రంగా పూజించి ఆడుకొనే ఈ బొడ్డెమ్మకు విశిష్టమైన స్థానం ఉన్నది. ఒక చెక్క పీటపై పుట్టమన్ను, చెరువు మట్టితో ఐదు సోపానాలతో శ్రీ చక్రం తరహాలో పేర్చుతారు. ఎర్రమన్నుతో అలికి బియ్యప్పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ఆపైన గౌరమ్మను పెట్టి పూలు ఉంచి పూజిస్తారు. అమ్మవారి ప్రతిరూపముగా పూజాధి కార్యక్రమాలను నిర్వహించి, సాయంత్రం వేళలో ఇంటి ముందర అలాగే ముఖ్య కూడళ్ళ వద్ద అమ్మాయిలు బాలికలు ఆటపాటలతో ఆనందోత్సవాలతోఆడుకుంటారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కాల్ అంటూ బతకమ్మ తరహాలో పాటలు పాడుతూ వలయాకారంగా తిరుగుతూ చప్పట్లు చరస్తూ లయబద్ధంగా శ్రావ్యంగా పాటలతో బొడ్డెమ్మ వేడుకలను నిర్వహిస్తారు. ఆ తదుపరి తమ వెంట తెచ్చుకున్న చిరుప్రసాదాలను పంచుకొని ఆరగిస్తారు. ఇలా ప్రతినిత్యము బొడ్డెమ్మను అలంకరించకని సాయంత్రం వేళలో ఆటపాటలతో ఆడుకొని తొమ్మిదవ రోజున చెరువులో నిమజ్జనం గావిస్తారు. అదే రోజు బతుకమ్మ పండుగను ఆరంభించడం జరుగుతుంది. ఇలా తెలంగాణలో బతుకమ్మ పండుగ విశిష్టమైన స్థానం ఎంతగా ఉందో బొడ్డెమ్మ పండుగకు కూడా అంతే ప్రాధాన్యత ఉంది. అయితే బొడ్డెమ్మ వేడుకలను క్రమేణ గ్రామీణ ప్రాంతాల్లో కొంత కనుమరుగవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అయినప్పటికీని తరతరాల సంప్రదాయం ప్రకారము పలువురు గ్రామీణ ప్రాంతంలో ఈ బొడ్డెమ్మను ఇలాగే కొనసాగిస్తూ అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ ఆటపాటలతో కీర్తిస్తున్నారు.

# దేవత్‌పల్లిలో విద్యుత్ స్తంభాల నిర్వహణ పనులు





**జన సముద్రం న్యూస్ । నల్లగొండ ।నాంపల్లి। దేవత్‌పల్లి । అక్టోబర్ 2:**

దేవత్‌పల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపట్టారు.గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ స్తంభాల వద్ద అవసరమైన మరమ్మతులు నిర్వహణ పనులు కొనసాగుతున్నాయి. పాతబడిన విద్యుత్ పరికరాలు లైన్లను పరిశీలిస్తూ అవసరమైన చోట్ల సిబ్బంది పనులు చేపడుతున్నారు.

గ్రామ ప్రజలకు సురక్షితమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు భవిష్యత్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిర్వహణ పనులను పూర్తి చేస్తున్నట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ స్తంభాల వద్ద పనులు జరుగుతున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలను పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ నిర్వహణ పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు, ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ పర్యవేక్షించారు.వార్డు సభ్యులు ముదిగొండ రేణుక ఏల్లయ్య, పోలేపాక వెంకటయ్య, రమణయ్య, గౌతమి, రాఘవాచారి తదితరులు పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు గ్రామంలో విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు

# గాంధీజీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం

**•గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళులు**

**•మున్సిపల్ వర్కర్లతో కలిసి గాంధీజీకి పూలమాల వేసిన ఎమ్మెల్యే**

**•సత్యం, అహింస, శాంతి మార్గంలో దేశానికి దిశానిర్దేశం చేసిన మహాత్ముడు**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 2.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

దేవరకొండ: మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు గాంధీ బజార్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేవరకొండ మున్సిపల్ వర్కర్లతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ గాంధీజీ



దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం

మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారని ఎమ్మెల్యే అన్నారు. సత్యాగ్రహం, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను చైతన్యపరిచిన తీరు భారత చరిత్రలో చిరస్మరణీయమన్నారు. గాంధీజీ చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని చెప్పారు

కాంగ్రెస్‌తో గాంధీజీకి విడదీయరాని అనుబంధం

గాంధీజీకి కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధం దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో కీలకమైనదని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసి, సామాన్య ప్రజలే దేశానికి నిజమైన బలమనే భావనను గాంధీజీ బలపరిచారని అన్నారు.



.గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

గాంధీజీ కలలు కన్న సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సోదరభావం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

గాంధీజీ జయంతి రోజున ఆయన విగ్రహానికి పూలమాల వేయడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని బాలు నాయక్ అన్నారు. మున్సిపల్ వర్కర్లు పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దూదిపాల వేణుధర్ రెడ్డి, మహమ్మద్ రయీస్, మారుపాకుల సురేష్ గౌడ్, నజీరుద్దీన్, వాంకునావత్ బిక్కు నాయక్, కిన్నెర హరికృష్ణ,కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ వర్కర్లు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం,

**భీమారం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2:**

భీమారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ కార్యక్రమాన్ని భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామ సభలో పచ్చదనం, పరిశుభ్రత, అంశంపై చర్చించి గ్రామంలో తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ కార్యక్రమాన్ని గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు, అదేవిధంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు, భీమారం గ్రామంలో కోతులు, కుక్కల, వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా వాటి నిర్మూలనకు భీమారం గ్రామపంచాయతీ పాలకవర్గం తో



పాటు భీమారం గ్రామానికి చెందిన 12 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి కోతులు, కుక్కల నుండి భీమారం ప్రజలకు ఉపశమనం కలిగించడానికి కార్యచరణ రూపొందించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, కొత్త సత్తిరెడ్డి, ఉష్కమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, జరుపుల రాజ్ కుమార్, కట్ట నాగరాజు, దాసరి ప్రకాష్, సుంకరి ప్రకాష్, చిలకాని రాజమణి, రాణి, కోలా సత్యమ్మ, పాల్గొన్నారు

# నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2, 2026:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో గల జవహర్ నవోదయ విద్యాలయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 9వ తరగతి, 11వ తరగతులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్-2027కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, 9వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsix_9, 11వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsxi_11 వెబ్



సైట్ల ద్వారా ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గాంధీ జయంతి సందర్భంగా వేయి స్తంభాల ఆలయంలో స్వచ్ఛ భారత్

**హనుమకొండ, అక్టోబర్ 2 (జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి అజిత్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆలయ ప్రాంగణం, పరిసరాలను శుభ్రం చేశారు. వందలాది మంది భక్తులు, పురావస్తు శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని మానవసేవే మాధవసేవగా భావిస్తూ దేశభక్తి, దైవభక్తితో కూడిన విలువలను పెంపొందించుకోవాలనే సందేశాన్ని చాటారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ..గాంధీజీ సామాజిక సంస్కరణల



ఆలోచనలకు కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ, కుల వివక్ష, అస్పృశ్యత, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి ప్రాధాన్యమైనదన్నారు.అస్పృశ్యులను గౌరవప్రదంగా సంబోధించేందుకు ఆయన 'హరిజన్' అనే పదాన్ని ఉపయోగించారని, కాలానుగుణంగా ప్రస్తుతం 'దళిత్' అనే పదం విస్తృతంగా వాడుకలోకి వచ్చిందన్నారు. కుల దౌష్ట్యాలను, లింగ వివక్షను రూపుమాపే దిశగా తన సమకాలీన జాతీయవాదుల్లో గాంధీజీ అభ్యుదయ దృక్పథంతో ముందుండేవారని పేర్కొన్నారు.కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి అజిత్ మాట్లాడుతూ.. గాంధీజీ మరణించి 78 ఏళ్లు గడిచినా ఆయనను ప్రపంచం స్మరించుకోవడానికి కారణం లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమానత్వం, దయ, కరుణ, సౌభ్రాతృత్వం, సుహృద్భావం వంటి విలువలకు ఆయన ప్రతీకగా నిలవడమేనన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో దేవతా వృక్షాలుగా భావించే జమ్మి, మామిడి మొక్కలను నాటారు. వృక్షాలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మనుగడకు అవసరమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవచ్చని అజిత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది మధుకర్, పురావస్తు శాఖ కోఆర్డినేటర్ నిరంజన్, రమేష్, శ్రీనివాస్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో శరన్నవరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

**హనుమకొండ అక్టోబర్ 2 (జనసముద్రం)**

శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అక్టోబర్ 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అమ్మవారి వేడుకల ఏర్పాట్లలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ శుక్రవారం భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించారు.ఆలయానికి భారీగా తరలివచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.ఆలయం చుట్టూ నిర్మాణంలో ఉన్న మాడవీధుల పనుల పురోగతిని పరిశీలించి, ఉత్సవాల్లోపు పనులను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో దాతల సహకారంతో సుమారు రూ.కోటి వ్యయంతో తమిళనాడు కన్యాకుమారికి చెందిన శిల్పులు ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీపర్ణికా దారుమయ (టేకు) రథం పనులను పరిశీలించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లోపు రథాన్ని అందుబాటులోకి



తీసుకురావాలని శిల్పులను ఆదేశించారు.భక్తుల వాహనాల కోసం చేపడుతున్న పార్కింగ్ ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, దేవస్థానం ఈ ఓ రామల సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో.విడి ఎస్.ఉచిత శిక్షణా కేంద్రాలు ప్రారంభం

**•యువతకు ఉపాధి దిశగా మరో అడుగు**

**•గాంధీ జయంతి వేడుకల్లో టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్ 3వ బ్యాచ్‌లు ప్రారంభం**

**•హాజరైన రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖులు ఉ ఆర్టీఐ ఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర. కిషన్ నాయక్**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 2.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనే లక్ష్యంగా.గ్రామీణ యువత మరియు మహిళలు



స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు దేవరకొండ పట్టణంలో 'విలేజ్ డెవలప్ సొసైటీ' (విడి ఎస్ ) మరో కీలక ముందడుగు వేసింది. గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం. విడి ఎస్. ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్యా శిక్షణా కేంద్రాల మూడో విడత బ్యాచ్‌లను ఘనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా టైలరింగ్, కంప్యూటర్ మరియు బ్యూటీషియన్ కోర్సుల కొత్త బ్యాచ్‌లు అధికారికంగా ప్రారంభమయ్యాయి.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హెల్త్ సీహెచ్ఓ ఆర్. గోపాల్ సింగ్, రిటైర్డ్ కండక్టర్ ధరం సింగ్, మరియు ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా,,కొర్ర కిషన్ నాయక్ విచ్చేశారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి



శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో నిరుద్యోగ యువత, మహిళలు చేతివృత్తులు మరియు సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దేవరకొండ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న.విడి ఎస్.సంస్థ సేవలను వారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో .విడి ఎస్ కోఆర్డినేటర్ భాషా చౌహాన్, నాయకులు టీక్య నాయక్, గోవర్ధన్, ఎన్. శాంతి, కే. కవిత, బి. నిహారిక తదితరులు పాల్గొన్నారు. శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు యువతకు పిలుపునిచ్చారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో మహాత్మా గాంధీకి ఘన నివాళులు





**జన సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ గారు, ఎస్సై ఎన్. రమేష్ గారు మరియు పోలీస్ సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ

మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సామరస్యాల మార్గంలో చూపిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలో శాంతి, సోదరభావం, స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు

# కవ్వాల్ గ్రామ మత్స్య సహకార సంగం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులు

**జన సముద్రం ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్**

అక్టోబర్ 3 మంచిర్యాల జిల్లా జన్నారం కేంద్రంలోని కవ్వల్ గ్రామంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి గ్రామంలోని మత్స్యకారులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు మత్స్యకారులు శుభాకాంక్షలు తెలిపారు కవ్వాల్ గ్రామ మత్స్యకారులు చూపిన ఐక్యత అభినందనీయమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మత్స్యకారులకు స్వర్ణయుగం వస్తుందని అన్నారు గ్రామంలోని కవ్వాల్ చెరువును





అభివృద్ధి చేసి ఎక్కువ చేప పిల్లలు విడుదల చేసి మత్స్యకారుల ఆదాయం పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాబోయే రోజుల్లో కవ్వాల్ గ్రామంతో పాటు జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చెరువులకు అవసరమైన సాయం అందిస్తామని తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నికైన వారు

అధ్యక్షులు పేరు లకావత్ బన్సీ నాయక్

ఉపాధ్యక్షులు భానోత్ అక్క

ప్రధాన కార్యదర్శి బోడ జలపతి నాయక్

డైరెక్టర్ బాదావత్ శ్రీనివాస్ నాయక్

బోడా కొమురు నాయక్

బోడ విజయ్ కుమార్

రాథోడ్ దివరావ్

లకావత్ బలి రామ్

లకావత్ తిరుపతి

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2:**



కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి నాయకుడు కృషి చేయాలని భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి అన్నారు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన దాసరి ప్రకాష్ కు భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చంద్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జరుపుల రాజ్ కుమార్, గుండు తిరుపతి, ఆవుల సురేష్, ఉష్క మల్ల శ్రీనివాస్, తగరం మొండి, కొత్త సత్తిరెడ్డి, పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 3**

కుకట్ పల్లి పరిధిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాధవరం నగర్ కాలనీ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి, సహనం వంటి మహాత్మా గాంధీ చూపిన విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని



అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చేసిన సేవలు, ప్రజలను ఏకం చేసి అహింసా మార్గంలో నడిపించిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సత్యం, అహింస స్వచ్ఛత సామాజిక జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార నాయకులు, కార్యకర్తలు, పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

## సత్యం,అహింస,శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**●ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02**





మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్, గ్రామపంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్తయ్య , తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దివ్య జ్యోతి, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేష్ ఎస్సై రమేష్ , ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గల గాంధీ విగ్రహానికి సర్పంచ్ ఎలగందుల నరసింహులు , ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరచార్యులు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్ లు గాంధీజీ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాచర్ల గొల్లపల్లి బస్టాండ్లో గాంధీ విగ్రహానికి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పూలమాలలు సమర్పించుకున్నారు,

ఈ కార్యక్రమాల్లో భాగంగా గాంధీజీ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సత్యం,అహింస,శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు సూచించారు.

విద్యాసంస్థల్లో విద్యార్థులకు గాంధీజీ సిద్ధాంతాలపై ప్రసంగాలు, వ్యాసరచన,చిత్రలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు గాంధీజీ జీవితానికి సంబంధించిన విషయాలను ప్రసంగాల ద్వారా వివరించారు . దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొమ్మ కంటి రవీందర్ గుప్తా ప్రతినిధులు బొమ్మకంటి రాజయ్య గుప్తా గంప నాగేంద్రం గుప్తా, , రేవూరి లక్ష్మీనారాయణ గుప్తా , బచ్చు ఆంజనేయులు గుప్తా, బొమ్మ కంటి శ్రీనివాస్ గుప్తా రాము గుప్తా,

కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి షేక్ గౌస్ గుండాడి రామ్ రెడ్డి చెన్ని బాబు , బి పేట రాజ్ కుమార్ బండారి బాల్రెడ్డి నంది కిషన్ మేగి నరసయ్య , పందిళ్ళ లింగం గౌడ్ , ఎడ్ల సందీప్ , పందిర్ల పరశురాములు గౌడ్, బాలయ్య గౌడు మిర్యాల్ కర్ చందు, దోంతి రాజేందర్రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ నాయకులు సందు పట్ల లక్ష్మారెడ్డి,అంతేర్పుల తిరుపతి, గుండాడి వెంకట్రెడ్డి పారిపెల్లి రాంరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## గాంధీ జయంతి సందర్భంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్' రూపకల్పన

**ఎల్కతుర్తి, అక్టోబర్ 02(జనసముద్రం)**



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల పరిధిలోని కోతులనడుమ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ పనుల గుర్తింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాబోయే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులను అధునాతన మ్యాపింగ్ విధానం ద్వారా గుర్తించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రాధాన్యతా క్రమంలో పనులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్ల లింగయ్య మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పక్కా ప్రణాళికతో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మ్యాపింగ్ ద్వారా పనులను గుర్తించడం వల్ల ప్రణాళికలో పారదర్శకత పెరుగుతుందని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి హిమవంత్, ఈసీ పల్లెబోయిన శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎదురుగట్ల రాజేష్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన ప్రణాళికలే సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక గ్రామ సభలో వార్డు సభ్యులు శ్రీపతి పుష్ప, శ్రీపతి స్వప్న, మాట్ల కార్తీక, ఎర్రోళ్ల హైమావతి, మడిపల్లి వనమ్మ, ఎర్రోళ్ల చైతన్య, గ్రామ ఏఎన్ఎం ఎర్రోళ్ల సరోజన, ఆశా కార్యకర్త ఎర్రోళ్ల రజిత, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, సీఏ కేంసారపు పుష్ప, జి.పి సిబ్బంది మందార, సరిత తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.

## కోహెడలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 2: ( కోహెడ ప్రసాదరావు)**





మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోహెడ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలతో పాటు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాల్ని సహితం ఘనంగా జరిపారు. 1869 అక్టోబర్ 2న గుజరాత్ లోని పోరుబందర్ లో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జన్మించగా, 1904 అక్టోబర్ 2న లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్ లోని మొగల్ సరాయిలో జన్మించారు. తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద ఉన్నమహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని సర్పంచులు నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో రామాలయం వద్ద ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు లయన్ కందారపు ప్రసాద్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే పలువురు సామాజిక కార్యకర్తలు వేడుకల్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంద ధర్మయ్య, కోహెడ ఇంచార్జీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామడుగు బాలరాజు హాజరై కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలతో దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

అనంతరం చేపట్టిన శ్రమదానంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ గోరిట్యాల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కాంతాల శివారెడ్డి, ఆవుల మహేందర్, మంద శ్రీనాథ్ మహర్షి,ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గాంధీజీ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలి

**●ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగించరాదు**

**●పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 2.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



మహాత్మ గాంధీజీ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ కార్యాలయం పల్లా పర్వత రెడ్డి భవన్ లో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, ప్రజల ఓటు హక్కు రక్షణకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గాంధీజీకి నివాళులు అర్పించడం అంటే కేవలం జయంతి కార్యక్రమాలు నిర్వహించడం కాదని, ప్రజల హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పోరాడటమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాన్ని రాజకీయాల్లోకి లాగి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజల చేతిలో ఉన్న అత్యంత కీలకమైన ఆయుధమని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా పనిచేయాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.

తెలంగాణలో చేపడుతున్న సర్ ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా ఎన్నికల సంఘం, అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు . ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేదలు, కార్మికులు, యువత, వలస కార్మికులు, అణగారిన వర్గాల ఓటు హక్కుకు ఎలాంటి ఆటంకం కలగకూడదని, ప్రతి తొలగింపు చట్టబద్ధమైన ప్రక్రియలోనే జరగాలన్నారు.

ఆర్ ఎస్ ఎస్ -బి జె పి పాలనలో పెరుగుతున్న మతపరమైన విభజన,మరియు పోలరైజేషన్ లకు నిరసనగా గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2వ తేదీని మతసామరస్య దినోత్సవంగా నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుం బుచ్చిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, ఎండి మైనొద్దీన్, కిన్నెర యాదయ్య,మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి లింగంపల్లి అనిత,పట్టణ సహాయ కార్యదర్శులు తోటపల్లి నాగేష్, జూలూరి జ్యోతిబస్, శాఖ కార్యదర్శులు అలామోని మల్లయ్య,లింగంపల్లి వెంకటయ్య,ఏషామోని మల్లేష్,నాయకులు నాంపల్లి రాజమల్లయ్య, కొండోజు ఆనందచారీ,బొడ్డుపల్లి గెల్వయ్య,జక్క కృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి,రాజేశ్వరి,కాటం వెంకటయ్య,బక్కయ్య,రాజు,వెంకట్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సీఐ కె. శ్రీను

**ఎల్కతుర్తి అక్టోబర్ 02(జనసముద్రం)**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీను సూచించారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో సీఐ కె. శ్రీను ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆన్లైన్ లోన్ ఫ్రాడ్స్, పార్ట్టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఫేక్ కస్టమర్ కేర్, మోసాలు, ఫేక్ పోలీస్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలకు వివరించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓ టీ పి, యు పి ఐ, పి ఐ ఎన్ బ్యాంకు ఖాతా వివరాలు, పాస్వర్డ్లు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని యాప్లను డౌన్లోడ్ చేయడం చేయరాదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు ఫోన్ చేసి, ఛఎఎవతీఛతీఅఎవ.ౖశీఙ.ఱఅ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు సన్నాహక సమావేశం





**అధ్యక్షుడిగా ఎగిరిశెట్టి కర్ణాకర్ ఎన్నిక**

**కడ్తాల్ న్యూస్ అక్టోబర్ 2 )జనసముద్రం**

శ్రీ దుర్గామాత మిత్రమండలి--కడ్తాల్ ఆధ్వర్యంలో రాబోయే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సభ్యులు చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ దుర్గామాత మిత్రమండలి నూతన అధ్యక్షుడిగా ఎగిరిశెట్టి కర్ణాకర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

గత సంవత్సరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన మాదారం మహేష్ గౌడ్ను, అలాగే గత ఏడాది అమ్మవారి చీర గ్రహీత కంటెకర్ నరేష్ లాల్ను మిత్రమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.

అనంతరం మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై సభ్యులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, సాయి ప్రభు, అశోక్ రెడ్డి, తరుణ్, మహేందర్ రెడ్డి, సంతోష్ కుమార్, రవితేజ, రాజేష్, మహేష్, ధర్మేందర్తో పాటు దుర్గామాత మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నీ ఘనంగా జరిపిన పొన్కల్ సర్పంచ్

**జనసముద్రం ప్రతినిధి కానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్**





అక్టోబర్ 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించినా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులు మరియు వివిధ రకాల పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ ఫోటోకు పూలమాల వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కార్యక్రమంలో పోనాకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఉపసర్పంచ్ అప్పల జలపతి మరియు వార్డు సభ్యులు పంచాయతీ ఈవో రేగొండ రాహుల్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు అంగన్వాడీ టీచర్స్ ఐకెపి సిబ్బంది ఏఎన్ఎం సిబ్బంది ఫైర్ పోలీస్ విద్యాశాఖ అగ్రికల్చర్ మరియు వివిధ శాఖల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గాంధీ జయంతి వేళ మద్యం విక్రయాలపై ఆరోపణలు




**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయంటున్న స్థానికులు.. అధికారుల తీరుపై విమర్శలు**

**(నవజ్యోతి దినపత్రిక)**

**జగిత్యాల జిల్లా బ్యూరో**

జగిత్యాల అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మద్యం విక్రయాలపై ప్రభుత్వం నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ.. జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గాంధీ జయంతి సందర్భంగా మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ.. కొందరు అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి కొన్ని దృశ్యాలు తమ వద్ద ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి సంబంధిత ఎక్సైజ్ అధికారులు, సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు సిబ్బంది వద్దకు వెళ్లినప్పుడు తమకు "చిత్తం సార్" అంటూ సమాధానం ఇస్తున్నప్పటికీ.. ఆ తర్వాత చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మద్యం విక్రయాలపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరుగుతున్నట్లయితే వాటిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

గాంధీ జయంతి వంటి ప్రత్యేక రోజుల్లో ప్రభుత్వ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

జగిత్యాల జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి, నిజానిజాలను వెల్లడించడంతో పాటు అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఎక్సైజ్ ఉన్నతాధికారుల స్పందన ఏమిటో వేచి చూడాల్సి ఉంది.

## రెండు వికెట్ల తేడాతో రెంటచింతల రాయల్స్ విజయం

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 02**




మాచర్లలోని ఎస్కేబీఆర్ క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన మాచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో రెంటచింతల రాయల్స్ జట్టు రెండు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.
టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన బ్లాక్ స్క్వాడ్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 96 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రెంటచింతల రాయల్స్ జట్టు 8 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది.
రెంటచింతల రాయల్స్ జట్టు తరపున 3 ఓవర్లు బౌలింగ్ చేసి 18 పరుగులు మాత్రమే ఇచ్చి 10 వికెట్లు పడగొట్టిన బ్లాక్ స్క్వాడ్ ఆటగాడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. విజేత జట్టుకు నిర్వాహకులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.

## ఐజేయు పిలుపు మేరకు ఎమ్మెల్యే జూలకంటి కి వినతి పత్రం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 2:**
ఐ.జే.యు దేశవ్యాప్త పిలుపు మేరకు మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో కోర్కెల దినాన్ని పురష్కరించుకొని (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) ఐ. జే.యు మెంబెర్ గాడిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోపూరి శ్రీనివాసరావు, ఆదివిష్ణు యాదవ్, రవికుమార్, కరిముల్లా, యస్కే ఇమామ్, బొడ్డు శ్రీనివాసరావు, బీర్నేడి శ్రీనివాసరావు, పాశం వెంకటేశ్వర్లు, కొమెర శివ, సుభాని, కర్పూరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి కోసం గాలింపు..
### సమాచారం ఇస్తే రూ.10 వేల బహుమతి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 2;**
నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో గుర్తుతెలియని నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రజా స్థలంలో నిద్రిస్తున్న వ్యక్తిని రాయితో తలపై కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. సుమారు 3040 ఏళ్ల వయసు, 5.55.7 అడుగుల ఎత్తు, సన్నగా/మధ్యస్థ శరీర నిర్మాణం, ఎడమ కాలు కుంటుతూ నడిచే వ్యక్తిగా వివరించారు. నీలం/గ్రే టీషర్ట్, గ్రే ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలిసిన వారు సిఐ: 9440796224, ఎస్ఐ: 9908558572 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారికి రూ.10,000 బహుమతి ప్రకటించారు.

## ఘనంగా మహాత్మా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి, జన్మదిన వేడుకలు





**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు**
ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం. కైకలూరు మండలం. అక్టోబర్ 2:మహాత్మ గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి అడుగుజాడల్లో నడవడమే వాళ్లకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి ఆటపాక గ్రామంలోని శాసనమండలి సభ్యుని కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఎంఎల్ సి జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో అహింసా మార్గంలో నడిచి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. వారి ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## చిట్వేలు ఎన్‌సీసీ క్యాడెట్లచే ఘనంగా గాంధీ జయంతి..!



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 2 జన సముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలు మండలం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కడప కమాండింగ్ అధికారి కల్నల్ ఎన్. సూర్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ క్యాడట్లతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు 'స్వచ్ఛతా సే సమృద్ధి' అంశంపై స్లోగన్ రైటింగ్ పోటీలు, 'స్వచ్ఛ పర్వ్‌హరిత్ పర్వ్' అంశంపై వేస్ట్ టు ఆర్ట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. దేశ నాయకులు, ప్రముఖుల చిత్రపటాలను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, దేశానికి ఆయన చేసిన సేవలపై ఉపాధ్యాయులు తిరుమల విశ్వనాథం, కళావతి, ప్రవీణ్, రమాదేవి, లత, అనూష ప్రసంగించారు...
కార్యక్రమంలో సీనియర్, జూనియర్ ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు...

## పీహెచ్సీ నందు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 02/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం వైద్యురాలు డాక్టర్ వి.భవాని ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ సేవలు చిరస్మరణీయమని, ఆయనకు ఘనంగా నివాళు లర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వై.ఎస్. రాయుడు, పీహెచ్ఎన్ కె. ఆదిలక్ష్మి, సూపర్వైజర్లు కె. సుధాకర్, ఎన్. అనురాధ, స్టాఫ్ నర్స్ కె. కిరణ్మయి, హెల్త్ అసిస్టెంట్ పి. నందీశ్, ఫార్మసిస్ట్ ఎ. నగేష్, ఎఫ్ఎన్ఓ ఎస్. మాధురి మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలి : సీపిఐ, సీపిఎం

**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 2 ;**
ఎన్నికల సంఘం స్వతంత్రతను, విశ్వసనీయ తను దెబ్బతీసిన భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ..
ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుంచి అన్యాయంగా తొలగింపునకు గురైన వారందరికీ ఓటుహక్కు ను పునర్ధరించాలని కోరారు. ఇసీఐ స్వతంత్ర, ప్రజాస్వామ్యయుత పనితీరును పునర్దించాలని, ఎన్నికల కమిషనర్ల నియమకానికి ఉన్న ప్రస్తుత వ్యవస్థను తొలగించాలని,ప్రధానమంత్రి,ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన సుప్రీంకోర్టు ప్రతిపాదించిన ఎంపిక కమిటీ ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించి జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీలు డిమాండ్ చేశాయి.
ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు లేవనెత్తిన





మౌలికమైన కొన్ని ప్రశ్నలు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞాన కుమార్ నేతృత్వంలో ఎన్నికల సంఘం పని తీరునే ప్రశ్నార్థకం చేస్తున్నాయని విమర్శించారు. ఇవి కేవలం ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు మాత్రమే పరిమితం కాలేదని, భారత ఎన్నికల సంఘం పనితీరు, సమగ్రతపై కూడా తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయని తెలిపారు. సీఈసీ కార్యాలయం విశ్వసనీయత దెబ్బతినిందని రాజీ పడిందని ఆ వివరాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు ,పేర్ల తొలగింపు, పునరుద్ధరణ,ఎస్ఐఆర్ నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలపై ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు కనీసం 14 సార్లు అభ్యంతరాలను నమోదు చేశారని తమ సమ్మతి లేకుండా నిర్ణయాలు తీసుకోవడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు పదేపదే లేవనెత్తిన ఆందోళనలను తాజాగా వెళ్ళడైన అంశాలు ధ్రువీకరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈసీఐ విశ్వసనీయుత, స్వాతంత్రత ఇంతగా పడిపోవడం మునిపెన్నడు జరగలేదని విమర్శించారు. వ్యవస్థను తారుమారు చేసి సంస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసినందుకు సిఈసి జ్ఞానష్ కుమార్ ను జవాబుదారీగా చేయాలని, తక్షణమే ఆయన్ని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్యం, లౌకికవాదం కోసం నిరంతరం పోరాడిన భగత్ సింగ్, మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు వారం రోజులు పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లౌకిక, ప్రజాస్వామ్య ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు, పౌరులందరూ ఈ ఉద్యమాల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ సైదా, ఏఐవైఎఫ్ నాయకులు రోడ్డ అంజిరెడ్డి, నాగేశ్వరరావు, రాజు, కొయ్య శీను, శ్రీనివాస రెడ్డి, తన్నీరు వెంకట కోటయ్య, తిరుమల రాంబాబు, బ్రహ్మయ్య, సిఐటియు నాయకులు శివకుమారి, శి లారు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణం, కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో రేషన్ షాపుల తనిఖీ.
### క్యూఆర్ కోడ్ సమస్యల పరిష్కారం, రైస్ కార్డుకు ఆధార్ లింక్డ్ మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరి

**జన సముద్రం న్యూస్ ,అక్టోబర్ 02,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**
సీఎస్డీటీ మాచర్ల ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం, కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లోని మూడు రేషన్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో షాప్ నెం.18 (మాచర్ల పట్టణం), షాప్ నెం.40 (కొత్తపల్లి గ్రామం), షాప్ నెం.36 (కొప్పునూరు గ్రామం)లను అధికారులు పరిశీలించారు.
తనిఖీ సందర్భంగా క్యూఆర్ కోడ్‌కు సంబంధించి ఉన్న సమస్యలను అధికారులు గుర్తించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇటువంటి లోపాలు రాకుండా చూసుకోవాలని సంబంధిత డీలర్లకు సూచనలు జారీ చేయడం జరిగింది.
అదేవిధంగా, ప్రతి రైస్ కార్డుకు కార్డుదారుని ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయవలసిందిగా




డీలర్లకు కఠిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ విధానం ద్వారా రైస్ కార్డుదారులకు మరింత పారదర్శకత, సులభతరమైన సేవలు అందించడం సాధ్యపడుతుందని అధికారులు తెలిపారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో సీఎస్డీటీ మాచర్ల బృందం పాల్గొని, రేషన్ షాపుల నిర్వహణ, క్యూఆర్ కోడ్ వినియోగం, రైస్ కార్డుల అనుసంధానంపై సమీక్ష నిర్వహించింది.
తనిఖీలో గుర్తించిన లోపాలను సరిదిద్దడానికి



డీలర్లకు గడువు విధించడంతో పాటు, భవిష్యత్తులో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.
రైస్‌కార్డుదారులు తమ ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను రేషన్ షాపుల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఇది లేని పక్షంలో రేషన్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

## ఏలూరు నగర మేయర్ పీఠంపై కుండబద్దలు కొట్టిన జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు

**- ఏలూరు నగర మేయర్ పదవి కోసం ఇండిపెండెంట్గా పోటీ చేయడానికి సిద్ధం..**
**- 62 డివిజన్లోనూ మా జనసేన శ్రేణులు, జనసైనికులు, వీర మహిళలు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటికి సిద్ధం..**

**జనసముద్రం న్యూస్ ,ఏలూరు సిటీ,అక్టోబర్ 2**
ఏలూరు, అక్టోబర్ 02:- ఏలూరు నగర మేయర్ పీఠం జనసేనకు ఇవ్వాల్సిందే అని ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏలూరు నగర మేయర్ పీఠం అనేది 100కు 100% కూటమి భాగస్వామ్యం యొక్క బాధ్యతతో ఏలూరు తెలుగుదేశం పార్టీ గౌరవ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మరియు గౌరవ ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ,వారు టిడిపి అధిష్టానానికి చెప్పి, వారిని ఒప్పించి మేయర్ పదవిని జనసేన పార్టీకి ఇప్పించాల్సిన బాధ్యత వారి మీద ఎంతైనా ఉందన్నారు. ఎందుకంటే అందరం కలిసి కూటమిలో సమిష్టిగా నడవాలంటే, 2029లో ఏలూరులో బలమైన కూటమి గా బలపడాలంటే, ఏలూరు నగర మేయర్ ని జనసేన పార్టీకి




ఇవ్వాల్సిందే అని రెడ్డి అప్పలనాయుడు వారికి స్పష్టం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మూడు పార్టీల వారు కూడా పరస్పర సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు.. ఏది ఏమైనప్పటికీ స్థానిక ఎన్నికల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో వాటిని గుర్తించాలని, 2024 ఎన్నికల వాతావరణమును మరలా ముందుకు తీసుకువెళ్లాలని, అప్పట్లో మీ గెలుపునకు, మేము ఎలాగైతే సహకరించామో, ఇప్పుడు అదే విధంగా కూటమి స్ఫూర్తితో మాకు మీరు సహకరించాలని రెడ్డి అప్పలనాయుడు ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. ఒకవేళా మేయర్ పదవిని జనసేన పార్టీకి ఇవ్వని పక్షంలో, మా అధినేత పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లుగానే తూచా తప్పకుండ ఫ్రెండ్లీగా పోటీకి 100% ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా తాను భారీ మెజారిటీ తో ఘన విజయం సాధిస్తామని కూడా ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ టిడిపి వారికి జనసేనతో కలిసి ప్రయాణం చేయడం ఇష్టం లేకపోతే, ఇతరత్రా విషయాలు ఏమైనా ఉంటే, ఏలూరు నియోజకవర్గం లోని 62 డివిజన్లోనూ ఇండిపెండెంట్గా అభ్యర్థులు జనసేన తరపున పోటీకి సిద్ధంగా ఉన్నారని కుండలు బద్దలు కొట్టినట్లు రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏలూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు, రాఘవయ్య చౌదరి, శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నగర అధ్యక్షులు వీరంకి పండు, గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు
### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2 :**
**పల్నాడు జిల్లా, చిలకలూరిపేట,**
ఏపీయూడబ్ల్యూజేరాష్ట్రనాయకులుఐ.వి.సుబ్బారావు ఆదేశాలు, పల్నాడు జిల్లా కమిటీ సూచనల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని పాత్రికేయులు ప్రత్యేక కార్యక్రమాలుచేపట్టారు. పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా నరసరావుపేట సెంటర్‌లోని పాత్రికేయుల కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు.
10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత అనంతరం మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేపుల్లారావుకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో కొప్పుల కళ్యాణ్, కొచ్చర్ల చందు,సిద్దిక్, ఫణి,మనోహర్, సాంబశివరావు, శ్రీకాంత్,రావిపాటి రాజా,సుధ పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# దేశ దిశను మార్చిన దిగ్గజ దార్శనికులు గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్,మాచర్ల, అక్టోబర్ 2;**

భారతదేశ దిశను మార్చిన దిగ్గజ దార్శనికులు మహాత్మగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతుల సందర్భంగా శుక్రవారం స్థానిక పార్క్ సెంటర్ నందున్న గాంధీజీ విగ్రహం వద్ద ఇరువురికి జూలకంటి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,**

స్వేచ్ఛను ప్రసాదించిన మహనియుల త్యాగాలను గుర్తించుకోవాలన్నారు. జై జవాన్.. జై కిసాన్ నినాదంతో జాతిని జాగృతి చేసిన శాస్త్రి ఆలోచన నేటి తరాలకు స్ఫూర్తిదాయమన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోది 25 సంవతర్సాల పాటు ప్రజా సేవలో సేవలు అందిస్తున్న సందర్భంగా స్థానిక కోదండ రామాలయం వద్ద సేవా మేరా యోగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ వేణుబాబు, పార్టీ నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బృంగా రమణారావు, బీజేపీ నాయకులు కాశీపతి, క్రాంతి కుమార్, సురేష్, మాచర్ల వాసు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

## గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల





**నెల్లూరు, అక్టోబర్ 2: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, సమానత్వం,మానవత్వంవంటివిలువలనుభావితరాలకు అందించడమే లక్ష్యంగా పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని మరింత అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల తెలిపారు.

శుక్రవారంగాంధీజయంతి సందర్భంగా పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని కలెక్టర్ సందర్శించి, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలోని గాంధీజీ ఛాయాచిత్ర ప్రదర్శనశాలను తిలకించి నిర్వాహకులను అభినందించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,**

కాలానుగుణంగా పరిస్థితులు మారుతున్నప్పటికీ గాంధీజీ బోధించిన సత్యం, అహింస, సమానత్వం వంటి విలువలు సమాజానికి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. గాంధీజీని స్మరించుకోవడంతో పాటు ఆయన ఆశయాలను మన ఆలోచనలు, ప్రవర్తనలో ఆచరించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని, ఆశ్రమ అభివృద్ధి, నిర్వహణ కోసం కమిటీని ఏర్పాటు చేసి పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆశ్రమంలోని మ్యూజియాన్ని మరింత అభివృద్ధి చేసి, గాంధీజీ జీవితం, సిద్ధాంతాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను భావితరాలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఆశ్రమ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ ఆశ్రమాన్ని మన సొంత ఆస్తిగా భావించి సంరక్షించుకోవాలని, గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించే స్ఫూర్తిదాయక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అవనిగడ్డ ఎమ్మెల్యే, శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ1921లో మహాత్మా గాంధీజీ స్వయంగా ఇక్కడ ప్రారంభించిన పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. ఎందరో దేశసేవకులకు ఈ ఆశ్రమం స్ఫూర్తినిచ్చిందని, నెల్లూరు జిల్లాకు చెందిన వందలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు గుర్తుగా వారి పేర్లను శిలాఫలకాలపై చెక్కడం ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను గుర్తుచేస్తుందన్నారు.

భావితరాలు మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకుని,వారిస్ఫూర్తితోదేశాభివృద్ధిలోభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, ఆశ్రమ కమిటీ నిర్వాహకులు, రెడ్ క్రాస్ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రజలకు అంకితభావంతో సేవలందించాలి

- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు
- కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నెల్లూరు: సెప్టెంబర్ 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూప్రజలకుఅంకితభావంతో సేవలందించాలని జాయింట్‌కలెక్టర్‌మొగిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

శుక్రవారం కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్లు మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్ఓ విజయ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ తదితరులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సత్యం,అహింస,శాంతి, సేవ వంటి గాంధీజీ ఆదర్శాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో పయనిస్తూ విధుల నిర్వహణలోనిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తూ, ప్రభుత్వసేవలనుఅర్హులైనప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీతానగరంలో సంస్కరణల ఉత్సవ గ్రామసభలు






**తూర్పుగోదావరి /సీతానగరం /అక్టోబర్ 02/జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. 2027-2028 ఆర్థిక సంవత్సరానికి గాను విబి జి రామ్ జి పథకం కింద శ్రామిక కుటుంబాలకు 125 రోజులు పని కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు సాగాయి. "ఒక ప్రణాళిక - అనేక ప్రయత్నాలు - సమగ్ర గ్రామ అభివృద్ధి" అనే నినాదంతో నిర్వహించిన ఈ గ్రామసభల్లో మండలంలో చేపట్టబోయే 375 పనుల వివరాలను అధికారులకు, ప్రజలకు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం భారతి, డిప్యూటీ ఎంపీడీవో ఎంవి రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, ఎపివో సత్యవాతి గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు మరియు శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**చిలకలూరిపేట, అక్టోబర్ 2 :**

ఏపీయూడబ్ల్యూజేరాష్ట్రనాయకులు ఐ.వి.సుబ్బారావు ఆదేశాలు, పల్నాడు జిల్లా కమిటీ సూచనల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని పాత్రికేయులు ప్రత్యేక కార్యక్రమాలుచేపట్టారు.

పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగానరసరావుపేటసెంటర్‌లోని పాత్రికేయుల కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



**10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత**

అనంతరం మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పుల్లారావుకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొప్పుల కళ్యాణ్, కొచ్చర్ల చందు,సిద్దిక్, ఫణి,మనోహర్, సాంబశివరావు, శ్రీకాంత్,రావిపాటి రాజా,సుధ పాల్గొన్నారు.



- మాచర్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- యాగంటి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో

# గాంధీ ఆశయాలతో మాచర్ల అభివృద్ధికి కృషి

**జనసముద్రం న్యూస్ ,,అక్టోబర్ 02**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు సమష్టిగా కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణ ప్రజలకు, పెద్దలకు, యువతకు, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక శక్తి, ఒక సిద్ధాంతమని పేర్కొన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలకులను ఎదుర్కొని దేశానికి స్వాతంత్ర్యం సాధించారని గుర్తుచేశారు.

గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అంటే గ్రామాలఅభివృద్ధి, పేదల సంక్షేమం, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడమేనని వివరించారు.

అదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆత్మగౌరవం, తెలుగు జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.

మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. సత్యం, నిజాయితీతో మాచర్ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

గాంధీజీ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినందున మాచర్లను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కులమతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉండాలని కోరారు.

వరికపూడిశెల ప్రాజెక్టు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

వరికపూడిశెల ప్రాజెక్టు పల్నాడు ప్రాంతానికి సాగు, తాగునీటి పరంగా కీలకమని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యమని అధికారిక సమాచారం వెల్లడిస్తోంది.

గాంధీ జయంతి సందర్భంగా మాచర్లను కులమతాలకు అతీతంగా, పరిశుభ్రతకు మరియు అభివృద్ధికి ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో మాచర్ల ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని యాగంటి మల్లికార్జునరావు తెలిపారు.

# మార్కాపురంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వామపక్ష, ప్రజాసంఘాల నిరసన

**మార్కాపురం, అక్టోబర్ 2 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గాంధీజీ బోధించిన సత్యం, అహింస, సౌభ్రాతృత్వం, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిని నిరసిస్తూ






వామపక్ష పార్టీలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఆదె నాసరయ్య, సీపీఐ నాయకులు ఖాసిం, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి సోమయ్య, రఫీ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం వలి, పఠాన్ రసూల్ ఖాన్ తదితర వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జిల్లా కేంద్ర కారాగారాన్ని ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చే సంస్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నరసింహమూర్తి, కలెక్టర్ హిమాన్ష్ శుక్ల పిలుపు
- గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవం

**నెల్లూరు, అక్టోబర్ 2: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చి, వారు విడుదలైన తర్వాత సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా తీర్చిదిద్దడమే కారాగారాల ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల పేర్కొన్నారు. ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వెంకటాచలం మండల పరిధిలోని చెముడు గుంట సమీపంలో గల జిల్లా కేంద్ర కారాగారంలో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ వేడుకలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అక్కిరెడ్డి నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. శ్రీనివాస్, ఏఎస్పీ సౌజన్య తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కారాగారంలోని వివిధ విభాగాలను, ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తుల కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరూ పుట్టుకతోనే నేరస్థులు కారని, వ్యక్తుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఎదురైన పరిస్థితులు వారి జీవితాలపై ప్రభావం చూపుతాయని అన్నారు. నేరానికి దారితీసిన పరిస్థితులను అర్థం చేసుకుని, ఖైదీలలో సానుకూల మార్పు తీసుకురావాలని సూచించారు. కారాగారాలను కేవలం శిక్ష అనుభవించే ప్రదేశాలుగా కాకుండా, వ్యక్తులలో పరివర్తన తీసుకొచ్చే సంస్కరణల కేంద్రాలుగా భావించాలని తెలిపారు.

కారాగారంలో ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన బెంచీలు సహా ఇతర ఉత్పత్తులను ఖైదీల ద్వారా సమకూర్చుకునే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.

దీనివల్ల ఖైదీలకు పని కల్పించడంతో పాటు వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో పరిశ్రమలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఖైదీలకు వెల్డింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ అందించాలని జైలు అధికారులకు సూచించారు. పరిశ్రమల్లో నైపుణ్యం కలిగిన కార్మికులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, శిక్షణ పొందిన ఖైదీలు విడుదలైన తర్వాత స్వయంగా ఉపాధి పొందేందుకు, సమాజంలో గౌరవంగా జీవించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఖైదీల సంక్షేమానికి సంబంధించి జైలు సూపరింటెండెంట్ చేసిన విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జిల్లా ప్రధానన్యాయమూర్తి అక్కిరెడ్డి నరసింహమూర్తి మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఖైదీల సంక్షేమ దినోత్సవం అందరిలో మానవత్వం, పరివర్తన పట్ల అవగాహన పెంపొందించాలని అన్నారు. గాంధీజీ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా సుమారు 2,000 రోజుల పాటు జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. జైళ్లు ప్రతీకారం తీర్చుకునే కేంద్రాలు కాకుండా, ఆసుపత్రిలో రోగికి చికిత్స అందించినట్లుగా వ్యక్తుల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణా కేంద్రాలుగా ఉండాలని గాంధీజీ భావించారని తెలిపారు.

"నేరాన్ని ద్వేషించండి.. నేరస్థుడిని ప్రేమించండి" అనే గాంధీజీ సందేశాన్ని గుర్తుచేస్తూ, ఖైదీలు గత తప్పులపై ఆత్మపరిశీలన చేసుకుని మంచి మార్గంలో పయనించాలని సూచించారు. జైలులో ఉంటూనే విద్యను అభ్యసించి టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న ఖైదీలను అభినందించారు. విడుదలైన తర్వాత స్వతంత్రంగా జీవించేందుకు వృత్తి నైపుణ్యాలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. జైలు అధికారులుఖైదీలకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని, న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు క్రమం తప్పకుండా కారాగారాన్ని సందర్శిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

తొలుత జైలు సూపరింటెండెంట్ ఎం. వెంకటేశ్వర్లు ఖైదీల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కారాగారానికి మున్సిపల్ నీటి సౌకర్యం, అదనపు అంబులెన్స్, ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఖైదీల కోసం ప్రత్యేకంగా పది పడకల వార్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన ఖైదీలకు ధ్రువపత్రాలు అందజేశారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి సౌజన్య, జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు కమలాకర్, మహేశ్వరుడు, న్యాయశాఖ అధికారులు, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.



## కంభంపాడు గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 2 ;**
మాచర్ల నియోజకవర్గం లోని కంభంపాడు గ్రామంలో 35 లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్లకు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయాన్నే లక్ష్యంగా పనిచేయాలి : దేవినేని ఉమామహేశ్వరరావు





**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 02/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలంలోని ముగ్గళ్ళ గ్రామంలో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్, రుడా చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తాయని బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ అవినీతి విధానాలతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని, లోకల్ బాడీ ఎన్నికల విజయం కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.
గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గెడ్డం తిమ్మయ్య, గద్దె నల్లిని, ఓబిలినేని కృష్ణ చైతన్య, వలవల రాజా, కాండ్రు చంద్రశేఖర్, సంగాన చిన్నపోశయ్య, కోరా రాంబాబు, పెనుగుల రవి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం : ఎమ్మార్వో అంకం శ్రీనివాస్



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 02/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు శుక్రవారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అంకం శ్రీనివాస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన జీవితాన్నే పూర్తిగా అంకితం చేసిన ధన్యజీవి మహాత్మా గాంధీ అని కొనియాడారు. బాపూజీ ఎప్పుడూ బోధించిన శాంతి, సహనం, సత్య మార్గంలో ప్రతి ఒక్కరం పయనించాలని పిలుపునిచ్చారు. ఆయన అడుగుజాడల్లో నడవడం ద్వారానే నిజమైన దేశభక్తిని చాటుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 స్టడీ మెటీరియల్ పంపిణీచేసిన సామజిక సేవకుడు డి. వి. వి. సత్యనారాయణ

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది అక్టోబర్ 2**
అల్లూరి జిల్లా కొయ్యురు మండలం, కొయ్యురు పంచాయతీ చింత వాణి పాలెంగ్రామ వాసి అయినా జర్తా. దేవీలాల్, అల్లూరి జిల్లా,యువకునికి జాతి పిత మహాత్మా గాంధీ జయంతి 02.10.2026 న గ్రూప్ -2 ప్రిలిమ్స్ స్టడీ మెటీరియల్ సత్యనారాయణ పంపిణీ చేశారుఅనంతరం మాట్లాడు తూ ఈ స్టడీ మెటీరియల్ ని ఉపయోగించుకొని ఉన్నతమైన అధికారిగా తయారై, భవిష్యత్ లో కొంతమంది నిరుద్యోగులకు సహాయ పడాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లోకాటం. కనకరాజు, గదుతూరి. జోగారావు, నడిగేట్ల. రాజు, కోరుకొండ. అప్పారావు లు పాల్గొన్నారు.





## ధర్నా చౌక్ లో జరిగిన ధర్నా లో పాల్గొన్న నాయకులు

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2;**
విజయవాడ ధర్నా చౌక్ లో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలని చేస్తున్న ధర్నా కార్యక్రమంలో అమరావతి పార్టీ ఏపీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు సూచనలు మేరకు.. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి పాల్గొని, వారికి సంఘీభావం తెలిపారు. అలాగే జడ శ్రావణ్ కుమార్ కూడా ఈ ధర్నా లో పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి.



**కుందుర్పి, అక్టోబర్ 2, జనసముద్రం న్యూస్:**
కుందుర్పి మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
సత్యం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు ఆయన చూపిన శాంతి, అహింస, సత్య మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు.
దేశం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## గత 50 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం.. పొట్టేపాళెం కలుజుపై వంతెన ప్రారంభం

- నెల్లూరు రూరల్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహకారం మరువలేనిది : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- అట్టహాసంగా పొట్టేపాలెం వంతెనపై బ్రిడ్జి ప్రారంభోత్సవం





**నెల్లూరు, అక్టోబర్ 2: జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం గ్రామంలో రూ.6.54 కోట్ల వ్యయంతో నిర్మించిన కలుజుపై వంతెనను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, పొట్టేపాళెం కలుజుపై వంతెన నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, గత 50 ఏళ్లుగా ఎదురవుతున్న సమస్యకు ఈ వంతెనతో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. వంతెన కోసం ప్రజలు తనను ప్రశ్నించారని, వారి ప్రశ్నల్లో న్యాయం ఉందని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం సంతృప్తినిస్తోందని, ఇప్పటివరకు చేపట్టిన, కొనసాగుతున్న, టెండర్లు పిలిచిన పనుల విలువ మొత్తం రూ.966 కోట్లు అని తెలిపారు.
ఈ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లకుప్రత్యేకధన్యవాదాలుతెలియజేశారు.
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా చూశానని తెలిపారు. పొట్టేపాళెం వంతెన నెల్లూరు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పిన పనిని 11 నెలల్లోనే పూర్తి చేయడంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృషి అభినందనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గణ నివాళులు అర్పించిన కాంగ్రెస్,, సి.పి.ఎం., సి.పి.ఐ పార్టీల నాయకులు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 2**
భారతజనతపార్టీకి పావుగ మారిన ఎన్నికలకమిషన్ జ్ఞానెష్ కుమార్ ని తక్షణమే రాజీనామా చేయించాలి లేదా బర్తరాఫ్ చేయాలని కాంగ్రెస్ వామపక్ష పార్టీల డిమాండ్, శుక్రవారం మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా చింతపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీల వాళ్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర చైర్మన్, రిమమాలనవ భరత్ అధ్యక్షత వహించగా సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఈ దేశంలో లౌకిక తత్వం ప్రజాస్వామ్యం సమానత్వం కుల మతాలు లేని సమాజం కోసం ఆనాడు కమ్యూనిస్టులతో కలిసి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం అనునిత్యం పోరాడారని గుర్తు చేశారు, 12 సంవత్సరాల కేంద్ర బిజెపి పాలనలో రాజ్యాంగం వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని చివరకు ఎలక్షన్ కమిషన్ను కూడా తమ కబంధహస్తాల్లో చేర్చుకొని తమగుప్పట్లో పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు, అందుకే చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ ఇద్దరు కమిషన్ సభ్యులను పక్కనపెట్టి నిష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు, 2029 జనరల్ ఎన్నికలకు కేంద్ర బిజెపి ఎన్డీఏ పాలిత ప్రభుత్వాలు మళ్లీ ఎలా అధికారంలోకి రావాలని ఇప్పటినుంచి చీఫ్ ఎలక్షన్ కమిషన్ ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టిందని అందుకే బీహార్లో మొదలుపెట్టిన సర్ ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా కొనసాగుతుందని, బీహార్లో 1కోటి 6 లక్షల ఓట్లు, తమిళనాడులో 90 లక్షలు, బెంగాల్లో 74 లక్షలు, కేరళలో 19 లక్షలు ఆంధ్రప్రదేశ్లో 34 లక్షలు, చివరకు పాండిచ్చేరిలో 2 లక్షలు ఓట్లు తొలగించారని ఇందులో పెద్దవాళ్ల ఓట్లు కొద్దిగా ఎక్కువ పేదవాళ్ల ఓట్లే ఉన్నాయని ఈ రకంగా దేశవ్యాప్తంగా 13 కోట్లు ఓట్లు తొలగించారని 2029 నాటికి 20 కోట్ల ఓట్లు తొలగించే లక్ష్యంగా చీఫ్ ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందని అన్నారు కొత్త యువతరం ఓటర్లు చేర్పింపు ఉన్న అడ్డంకులఫారం 6 ను తక్షణమే తొలగించి 18 ఏళ్లు నిండిన యువతి యువకులను ఓటర్లుగా చేర్పించాలని డిమాండ్ చేశారు, ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కనీసం చీఫ్ ఎలక్షన్ కమిషన్ పై స్పందించారు కానీ, తెలుగుదేశం జనసేన మౌనం ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు చీఫ్ ఎలక్షన్ కమిషన్ తొలగించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గేమిలి రామచందర్, సూరిబాబు కాంగ్రెస్ పార్టీ లీగల్సేల్ జిల్లా కన్వీనర్, గురుమూర్తి సత్యనారాయణ, సాగిన కృష్ణపడాల్ మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు సాగిన చిరంజీవి, సింహాచలం మజ్జి రాంబాబు, సిపిఐ నాయకులు.చిన్నారావు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ పథకం ద్వారా ఉపాధి -ఎంపీడీవో సుజాతమ్మ







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 2:**
ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విబిజి రాంజీ పథకం అమలు చేస్తోందనిఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు.
గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సచివాలయం వద్ద శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు . గాంధీజీ పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వి బిజి రాంజీ మార్చి 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు.
ఒంటిమిట్ట మండలం వ్యాప్తంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించినట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 13 పథకాలను గ్రామసభలో వివరించారు. వి బి జి రాంజీ ఏపీవో శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ 2027-28 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది ఎస్ హెచ్ జి సభ్యులు వి బి జి రామ్ జి సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





**పుల్లల చెరువు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 3**
పుల్లలచెరువు మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జి.వి. గురునాథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానికులు హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ సేవలను స్మరించుకుంటూ పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు.
గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలు నేటి సమాజంలో మరింత అవసరమని పేర్కొన్నారు.సమాజంలో నెలకొనే విభేదాలు, సమస్యలను హింసకు తావులేకుండాశాంతియుతమార్గంలోపరిష్కరించుకోవాలని సూచించారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
అలాగే గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యత, పరస్పర గౌరవం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువత గాంధీజీ జీవిత చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాలను తెలుసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను, దేశానికి అందించిన విశిష్టమైన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో కోర్లకుంట జానకీ రఘు, ఉప్పల హనుమంతు, మాజీ వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, రామదాసు, డాక్టర్ మల్లిఖార్జున్, కుడుముల లాలయ్య,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు, స్థానికులు, ప్రజలు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల దేవస్థానానికి 'స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం'
## కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఈవో త్రినాథరావు

**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి పరిశుభ్రతలో అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో దేవస్థానానికి పురస్కారం లభించింది.ఏలూరులోని శ్రీ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ వేడుకలో 'పరిశుభ్ర ఆలయాలు, ధార్మిక



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న దేవస్థానం ఈవో

సంస్థల' విభాగంలో ద్వారకాతిరుమల క్షేత్రం ఈ అవార్డును దక్కించుకుంది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నివారణ చర్యలు, నిత్యం పరిశుభ్ర వాతావరణాన్ని కొనసాగించడం మరియు భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్న తీరును అధికారులు గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

ఈ అవార్డు దక్కడంపై ద్వారకాతిరుమల భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఆలయాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని ఈవో తెలిపారు. పురస్కార సాధనకు కృషి చేసిన పారిశుద్ధ్య సిబ్బందిని పలువురు అభినందించారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ద్వారకాతిరుమల**

అంగన్వాడీ వ్యవస్థ ఏర్పడి 51 సంవత్సరాలు పూర్తయినప్పటికీ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా గౌరవ వేతనాలతోనే సరిపెడుతున్నారని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ద్వారకా తిరుమలలో తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి ఏ.ఎన్. తులసి మాట్లాడుతూ.. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి శ్రమకు తగిన వేతనం అందడం లేదన్నారు.

ప్రస్తుతం అందుతున్న గౌరవ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో , నాగలక్ష్మి, హేమలత, సత్యప్రియ, వెంకటలక్ష్మి, సునీత, చందన తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం..

- జర్నలిస్టుల డిమాండ్స్ తో దద్దరిల్లిన మాచర్ల..
- నినాదాలతో మార్మోగిన మాచర్ల..
- గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత..
- డిమాండ్స్ పత్రాన్ని తహశీల్దార్ కిరణ్ కుమార్ కు అందజేసిన యూనియన్ నాయకులు..




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 02**

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపుమేరకు శుక్రవారం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) మెంబర్ మాగులూరి రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్ లోని మురళి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జిందాబాద్ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్, జిందాబాద్ ఏపీయుడబ్ల్యూజే,జర్నలిస్టుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అంటూ పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో మాచర్ల పట్టణం దద్దరిల్లింది. యూనియన్ జెండాలను, ప్లకార్డులను చేత పట్టుకుని పట్టణ ప్రధాన రహదారిలో చేసిన ర్యాలితో మాచర్ల మార్మోగింది. కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి అనంతరం తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు డిమాండ్స్ పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దార్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పెండింగ్లో ఉన్న డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతూ ఐజేయు ఇచ్చిన పిలుపుమేరకు అనుబంధమైన ఏపీయూడబ్ల్యూజే కూడా పాల్గొని జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు మీడియా సంస్థల రక్షణ కోసం కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకురావాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం నాలుగో స్తంభం అని కీర్తిస్తున్నప్పటికీ పత్రికలు, మీడియా సంస్థల జర్నలిస్టులు భౌతిక దాడులకు అక్రమ నిర్బంధాలకు గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు ఎంఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని,వేతన చట్టం అమలు చేయాలని, యాజమాన్యాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఐజేయు మెంబర్ మాగులూరి రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,ఆత్మ రక్షణ కోసం, జర్నలిస్టులపై జరుగుతున్న భౌతిక దాడులు అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం జర్నలిజం, జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యాలు కొనసాగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు నివేశన స్థలాలను మంజూరు చేయాలని,ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాస శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఇల్లూరి పుల్లా రెడ్డి,బాహాటం శేషగిరిరాజు, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బాలబోయిన పాపారావు, దాసరి రాధాకృష్ణ, దొంగరి వెంకటేశ్వర్లు, హెచ్ఎంటివి శంకర్,సివిఆర్ భాష,టీవీ5 చెన్నారెడ్డి, ఎంఆర్ఆర్ న్యూస్ మాచర్ల రాజా,పిఎం9 న్యూస్ మాచర్ల రత్నం,ఏపి175 న్యూస్ బంక నాగేశ్వరరావు, పివిఆర్ న్యూస్ పణ్యమూర్తి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి రవి,కె.జాని భాష,యేసు బాబు, బూతుకూరి రామచంద్రారెడ్డి, గాజుల ముక్కంటి,తాటి విజయ్ బాబు, పరిమల విజయ్,గట్ల కోటిరెడ్డి,తవిటి శ్రీకాంత్, పోలేపల్లి ఆనంద్, కంభంపాటి ప్రేమ్ కుమార్, కంభంపాటి మోహన్ రావు,బుట్టి అక్కయ్య, బి.హనుమంతరావు,మాచర్ల విద్యాసాగర్, పొన్నల ప్రవీన్,సుంకర జోగయ్య, సంతవరపు లక్ష్మీనారాయణ, కోటయోహాన్, కర్పూరపు శ్రీనివాసరావు, షేక్ జానీ బాషా(దుర్గి), పులిమెలమాణిక్యరావు,నోములనర్సయ్య,నాగరాజు, నరేష్,ప్రమోద్,హుస్సేన్,శ్రీను,బీర్నీడి దాసు,పాగళ్ళ చంద్రశేఖర్,ఆరుమాళ్ళజాను,కొంగరవెంకటేశ్వర్లు, రెంటచింతల మండల అధ్యక్షుడు పూజల వెంకటరామయ్య,కుందూరు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం అక్టోబర్ 2: ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కైకలూరు ఎక్స్. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను కైకలూరు ఏలూరు రోడ్ లోని డిఎన్ఆర్ కార్యాలయంలో



ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామస్వరాజ్యం సాధ్యం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, అక్టోబర్ 2 :**

పల్లెపండుగతో గ్రామస్వరాజ్యం సాధ్యపడుతోంది ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ' పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా మౌళిక వసతుల కల్పన, మిని గోకుల షెడ్లు వంటి నిర్మాణాలకు రూ.10 కోట్ల మంజూరు కాగా.., శుక్రవారం మాచర్ల మండలంలో సుడిగాలి పర్యటన చేసి రూ.2 కోట్ల 10 లక్షలు విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, భూమి పూజ చేశారు. ముందుగా తాళ్లపల్లి గ్రామంలో 44 లక్షలతో సీసీ రోడ్లు, మిని గోకుళాలు, కొత్తపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, కంభంపాడు గ్రామంలో రూ.70 లక్షలతో సీసీ రోడ్లు, రాయవరం గ్రామంలో 24 లక్షలతో సీసీ రోడ్లు, జమ్మలమడక గ్రామంలో రూ. 40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నడ్డి పెద్దిరాజు, రామిశెట్టి సైదారావు, రోహిత్, గుండెబోయిన శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మోడయ్య, బెల్లంకొండ కృష్ణ, కూనిశెట్టి రామకృష్ణ, కోటేశ్వరరాజబ మున్నా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను ఆచరించాలి: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ ద్వారకాతిరుమల**

మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పిలుపునిచ్చారు.

గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ద్వారకాతిరుమల మండలం ఐ ఎస్ రాఘవపురం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.అనంతరం ఆయన జి. కొత్తపల్లి సొసైటీ సర్వజన సభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఛైర్మన్ గా సాంబశివరావు ప్రమాణ స్వీకారం
## రైతులకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 02**

మాచర్ల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గా గుండెబోయిన సాంబశివరావు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని సాంబశివరావు ను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.జనసేన మాచర్ల మండల అధ్యక్షుడు సాంబశివరావు పీఏసీఎస్ ఛైర్మన్ గా రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి,పంగులూరి పుల్లయ్య,భూసా రామాంజనేయులు, పులిహరి, రామిశెట్టి సైదారావు,సుధాకర్‌రెడ్డి,కూనిశెట్టి రామకృష్ణ,వీరాస్వామి యాదవ్,శేరెడ్డి గోపిరెడ్డి,బొల్లా వెంకటేశ్వర్లు, బసివిరెడ్డి, గంటా ధనుంజయరావు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అహింసతో రాజ్యాలనే జయించవచ్చు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

అహింస మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూనే రాజ్యాలనే జయించవచ్చునని భావితరాలకు సందేశం అందించిన మార్గదర్శకుడు సత్యాగ్రాహి గాంధీ మహాత్ముడని జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకుని గుడ్లవల్లేరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవి, లయన్స్ ఛైర్మన్ కల్యాణపు నవాబు, లయన్స్ ప్రతినిధులు పెరుమాళ్లు, కొండయ్య, చిట్టిబాబు, సత్తిరాజులు, కంతేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గుడ్లవల్లేరు పంచాయితి కార్యాలయంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాపరాల బాలాజి, వల్లభనేని రంగబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యావికాస్ పాఠశాల అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చినమాస్టారు) తమ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే చంద్రాల, పెంజెంద్ర గ్రామాల్లో బాపూజీకి నివాళుర్పించారు. కార్యక్రమంలో బొప్పన శివ, అడుసుమిల్లి రామ్మోహనరావు, గ్రామ కార్యదర్శులు సుధారాణి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వం తమ కోర్కెలను పట్టించుకోవటం లేదని వీఆర్ఏలు గాంధీజీ విగ్రహానికి తమగోడును తెలుపుతూ నివాళులర్పించారు.

# అడిగోప్పల గ్రామ శివారులో గల రోడ్డు ప్రమాదం



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 02**

మాచర్ల మండలానికి చెందిన స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురైనట్లు దుర్గి పోలీసులు తెలిపారు.

ఈ ఘటనలో మాతంగి నిరీక్షణ రావు, మాతంగి సాగర్ బాబు ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మాచర్ల ఎస్సీ కాలనీకి చెందిన మాతంగి నిరీక్షణ రావు (35), తండ్రి ఏసు దానం, మాతంగి సాగర్ బాబు (36), తండ్రి రామయ్య రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న దుర్గి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలు, గాయాల తీవ్రత, ప్రమాదం జరిగిన ప్రదేశం, వాహన వివరాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# పేదలకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయం






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు బంగారు కుటుంబాలకు స్థిరమైన అభివద్ధికి చేస్తున్న కషి అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.

మండలంలోని డోకిపర్రులో 'పేదల సేవలో 2.0' కార్యక్రమం 250 బంగారు కుటుంబాలతో ముఖాముఖి చేపట్టారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పి4 బందం సభ్యులు, బంగారు మిత్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 బంగారు కుటుంబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వెనిగండ్ల రాము పి4 పథకం ద్వారా లబ్ధి పొందిన బంగారు కుటుంబాలతో ముఖాముఖి మాట్లాడి, వారి జీవనోపాధి యూనిట్ల నిర్వహణ, వ్యాపార అభివద్ధి, ఆదాయ మార్గాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి యూనిట్లను సమర్ధవంతంగా నిర్వహిస్తూ కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే దిశగా కషి చేయాలని సూచించారు. బంగారు కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ సేవలను అనుసంధానం చేయడంలో సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. పి4 బందం, బంగారు మిత్రలు కుటుంబాల అవసరాలను గుర్తించి, అర్హతకు అనుగుణంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. బంగారు కుటుంబాల స్థిరమైన అభివద్ధి కోసం మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. పేద కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించడం, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు సంస్థ చేస్తున్న కషిని ప్రశంసించారు. ప్రభుత్వ శాఖలు, పి4 బందం, బంగారు మిత్రలు సమన్వయంతో పని చేస్తూ బంగారు కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు, వారి జీవనోపాధి యూనిట్లు స్థిరంగా అభివద్ధి చెందేలా కషి చేయాలని ఈ కార్యక్రమంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, మెయిల్ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మను దర్శించుకున్న జడ్జిలు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మచిలీపట్నం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ యుగంధర్, మచిలిపట్నం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కేవీఎల్ హిమబిందు దంపతులు కలిసి మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు, అర్చక స్వాములు శరశ్చంద్ర స్వాగతం పలికి అమ్మవారికి విశేషమైన పూజలు చేయించారు. శాలువాతో సత్కరించి వారికి శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని అందించారు.

ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మీ పావని, పెద్దిబోయిన శ్యామల దేవి, ఉస్తేల కోటేశ్వరమ్మ, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొనారు.

# జెట్టిపాలెం మోడల్ స్కూల్‌లో నూతన స్కౌట్ యూనిట్ ప్రారంభం

- బేసిక్ స్కౌట్ మాస్టర్ శిక్షణ పూర్తి చేసుకున్న జీలాని షేక్
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె. పాపయ్య గారి పిలుపు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 2;**

పల్నాడు జిల్లా రెంటచింతల మండల పరిధిలోని జెట్టిపాలెం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ (ఏపిఎమ్ఎస్) లో త్వరలోనే నూతన స్కౌట్ యూనిట్‌ను ప్రారంభించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. పాపయ్య తెలిపారు.

గుంటూరు జిల్లా తాడికొండలోని భారత్ స్కౌట్స్ & గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం (ఆర్ టి సి) లో సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 02 వరకు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన 'బేసిక్ కోర్స్ ఫర్ స్కౌట్ మాస్టర్' శిక్షణను పాఠశాల ఉపాధ్యాయుడు జీలాని షేక్ విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణను సమర్థవంతంగా పూర్తి చేసి ధ్రువపత్రం పొందిన జీలాని షేక్ ను ప్రిన్సిపాల్‌తో పాటు సీనియర్ స్కౌట్ మాస్టర్ కే.ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. పాపయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్కౌట్ మాస్టర్ జీలాని షేక్ ఆధ్వర్యంలో పాఠశాలలో సరికొత్త స్కౌట్ యూనిట్‌ను త్వరలోనే ప్రారంభిస్తున్నామని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనా, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని స్కౌట్ మాస్టర్ శిక్షణ పూర్తి చేసిన జీలాని షేక్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు, రేపు గుడ్లవల్లేరులో ఉచిత మెగా వైద్య శిబిరం



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పలువురు వైద్యులు ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిందే.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు ఎలాంటి అవరోధం కలగకుండా వాహన చోదకులతో పాటు దుకాణదారులు సైతం ట్రాఫిక్ నిబంధనలను పాటించవలసిందేనని ఎస్సై కొండపల్లి సురేష్‌బాబు సూచించారు. శుక్రవారం ఆయన వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించారు.



# గొడుగుపేటలో రూ.1.08 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## ఘనంగా ప్రారంభించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు





**జనసముద్రం న్యూస్ / ఏలూరు జిల్లా/అక్టోబర్ 2 /ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండలం రామసింగవరం పంచాయతీ పరిధిలోని గొడుగుపేట గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా రూ.1.08 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమి పూజ చేసి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు.గ్రామంలో రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి శ్రీ దొడ్డిగర్ల సువర్ణరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహా మూర్తి,వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ జడ్పీటీసీ ఏపూరి దాలయ్య , సొసైటీ చైర్మన్లు రేగంటి రాంబాబు, అక్కిసెట్టి సుధాకర్, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాచమంటి శ్రీను, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల జీవనోపాధి మెరుగుదలకు 'మార్గదర్శి బంగారు కుటుంబం'

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

పేద కుటుంబాల జీవనోపాధి మెరుగుదలకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సహకారంతో 'మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమం అండగా నిలుస్తోందని కష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మండలంలోని డోకిపర్రులో 70కుటుంబాలకు కార్పొరేట్ సంస్థ ఆర్థిక చేయూత లబ్ధిదారులతో ముఖాముఖి అయ్యారు.

పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించి స్వయం సమద్ధి సాధించేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా చేయూత అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో పీ4 మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమంలో భాగంగా మెగా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ దత్తత తీసుకున్న కుటుంబాల జీవనోపాధి కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 70 కుటుంబాలను సదరు సంస్థ దత్తత తీసుకుని, ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి, ఆసక్తి, నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని ఒక్కో కుటుంబానికి సుమారు రూ.35 వేల నుంచి రూ.70 వేల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఆర్థిక సహాయంతో పలువురు లబ్ధిదారులు కూరగాయల వ్యాపారం, కిరాణా దుకాణాలు, గొర్రెల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర చిన్న తరహా జీవనోపాధి కార్యకలాపాలను ప్రారంభించినట్లు తెలిపారు. వీటి ద్వారా కుటుంబాలకు నిరంతర ఆదాయ వనరులు సమకూరడంతో పాటు, వారి ఆర్థిక స్థితిగతులు క్రమంగా మెరుగుపడుతున్నాయని వివరించారు.

లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖి..





డోకిపర్రు గ్రామంలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. ప్రతి కుటుంబానికి అందిన సహాయం, దానిని ఏ విధంగా వినియోగించారు, ప్రస్తుతం నెలకొన్న ఆదాయ పరిస్థితి, వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్తులో మరింత అభివద్ధి చెందేందుకు అవసరమైన సహాయం తదితర అంశాలనుకలెక్టర్‌స్వయంగాఅడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కార్యక్రమాలను కేవలం ఆర్థిక సహాయం అందించడంతో పరిమితం చేయకుండా, నైపుణ్యాభివద్ధి, మార్కెటింగ్ సౌకర్యం, బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అనుసంధానం, అవసరమైన సాంకేతిక సహాయం వంటి అంశాలపై కూడా దష్టి సారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పేద కుటుంబాల అభ్యున్నతి కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరించడం వల్ల మరింత మంది కుటుంబాలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న యూనిట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులు తమ జీవనోపాధిని స్థిరంగా కొనసాగించేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి జీవనోపాధి యూనిట్ల పరిశీలన

అనంతరం కలెక్టర్ డీకే బాలాజీ ఐదు లబ్ధిదారు కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారు ఏర్పాటు చేసుకున్న జీవనోపాధి యూనిట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వ్యాపారం ప్రారంభించిన తర్వాత ఆదాయంలో వచ్చిన మార్పులు, ఎదురవుతున్న ఇబ్బందులు, కుటుంబ జీవనంలో చోటుచేసుకున్న మార్పుల గురించి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంతో ప్రారంభించిన వ్యాపారాలు, వాటి ద్వారా పొందుతున్న ఆదాయం, భవిష్యత్తులో వ్యాపారాన్ని విస్తరించేందుకు తమకు అవసరమైన సహాయాన్ని కలెక్టర్‌కు వివరించారు. పేద కుటుంబాలకు అందిస్తున్న సహాయం వారి జీవన ప్రమాణాలను శాశ్వతంగా మెరుగుపరిచే విధంగా ఉండాలని, ఒక్కో కుటుంబానికి అనువైన జీవనోపాధి మార్గాన్ని గుర్తించి, అవసరమైన శిక్షణ, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ అవకాశాలను కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ప్రభుత్వంకార్పొరేట్‌సంస్థలుస్వచ్ఛందసంస్థలుస్వయం సహాయక సంఘాలు సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెగా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, గ్రామస్థాయి సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, మెయిల్ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ నియోజకవర్గంలో క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహకరం. మంత్రి నారాయణ.

**నెల్లూరు, అక్టోబరు 2: జనసముద్రం జిల్లా ప్రతిని ధి.:**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం అధునాతన క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే ప్రాంగణంలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి మొక్కలు నాటారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగంగా రోడ్లను శుభ్రం చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారాన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు కేటాయించి పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నగరాల్లో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విశాఖపట్నం, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని, మరో ఆరు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్లాంట్లు పూర్తయితే సేకరించిన చెత్తను అదే రోజు ప్రాసెస్ చేసి నిర్వహించే విధంగా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.





**మూడు దశల్లో స్పోర్ట్స్ హబ్**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మూడు దశల్లో పూర్తి చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అధునాతన క్రికెట్ స్టేడియంతో పాటు క్రీడలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసి కాలేజీ ప్రాంగణాన్ని సమగ్ర స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.

యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోమౌలికవసతులనుమెరుగుపరిచేందుకు మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, కేఏసీ కాలేజీల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. స్పోర్ట్స్ హబ్ ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమిషనర్ నందన్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ రామారావు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ నేతలు దొడ్డపనేని రాజానాయుడు, జహీర్, తిరుపతయ్య, సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ నియోజకవర్గంలో క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహకరం. మంత్రి నారాయణ.

**నెల్లూరు, అక్టోబరు 2: జనసముద్రం జిల్లా ప్రతిని ధి.**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం అధునాతన క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే ప్రాంగణంలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి మొక్కలు నాటారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగంగా రోడ్లను శుభ్రం చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారాన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు కేటాయించి పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నగరాల్లో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విశాఖపట్నం, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని, మరో ఆరు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్లాంట్లు పూర్తయితే సేకరించిన చెత్తను అదే రోజు ప్రాసెస్ చేసి నిర్వహించే విధంగా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

మూడు దశల్లో స్పోర్ట్స్ హబ్

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మూడు దశల్లో పూర్తి చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అధునాతన క్రికెట్ స్టేడియంతో పాటు క్రీడలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసి కాలేజీ ప్రాంగణాన్ని సమగ్ర స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.

యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, కేపీసీ కాలేజీల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. స్పోర్ట్స్ హబ్ ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమిషనర్ నందన్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ రామారావు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ నేతలు దొడ్డపనేని రాజానాయుడు, జహీర్, తిరుపతయ్య, సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చి టి కిన రమేష్

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 02,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ యొక్క 157 వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు మాజీ ప్రధానమంత్రి గౌరవనీయులు లాల్ బహుదూర్ శాస్త్రి 122వ జయంతి కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చిటి కి న రమేష్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్య పోరాటంలో అహింస మరియు సత్యాగ్రహము అనే రెండు ఆయుధాలను ఉపయోగించారు అలాగే వారు ఉప్పు సత్యాగ్రహము దండి మార్చ్ మరియు సహాయ నిరాకరణ ఉద్యమం మరియు స్వదేశీ వస్తువులను వాడుతూ విదేశీ వస్తువుల బహిష్కరణ క్విట్ ఇండియా ఉద్యమం లాంటి కార్యక్రమాలతో



భారతజాతిని ఏకతాటిపై నిలిపిన గొప్ప నాయకుడిగా అభివర్ణించారు అలాగే నేడు భారత్ మేకింగ్ ఇండియా నినాదంతో లోకల్ ఫర్ లోకల్ నినాదంతో స్వదేశీ వస్తువులను వాడాలనే నినాదంతో ముందుకు సాగుతున్న తరుణంలో



జాతిపిత మహాత్మా గాంధీ ఏ జాతికి సూచించిన ఆచరణీయమైన అంశాలను ప్రతి ఒక్కరు పాటించాలని సహోదరు భావాన్ని చాటి చెప్పాలని కుల మతాలు కు అతీతంగా భారతజాతి కలిసిమెలిసి జీవిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని అభిలాషించారు ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సేవకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

- ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి : వామపక్షాలు
- కుక్కునూరులో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

**కుక్కునూరు, అక్టోబర్ 2, 2026. జనసముద్రం ప్రతినిధి.**






ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి
వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఐ మండల కార్యదర్శి కొనె లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా వ్యవహరించాల్సి ఉండగా, ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే పరిస్థితి ఏర్పడితే ప్రజల ఓటు హక్కుకే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఎన్నికల ప్రధాన కమిషనరా? లేక బీజేపీ కార్యకర్తనా? అని వారు ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు అధికారపక్షానికి అనుకూలంగా ఉన్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లోని ఇతర కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన వార్తలు కూడా అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు తొలగించకుండా చూడాలని, ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలని కోరారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కురాకుల బాబురావు, సీపీఎం నాయకులు వలీపాషా, మేడిపల్లి బాబు, పి.రమేష్, పట్ల లక్ష్మయ్య, నెర్రబోయిన సాయిరాం, సీపీఐ నాయకులు సోడే నాగేష్, సోమరాజు, మడకం ఉంగ,సోడేమారయ్య,సతీష్‌తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## ఘనంగా నివాళులర్పించిన వైకాపా శ్రేణులు



**జనసముద్ర న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ద్వారకా తిరుమల**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ద్వారకాతిరుమలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల వద్ద మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అచ్చుత ఏసుబాబు మాట్లాడుతూ.. జాతిపిత గాంధీజీ ఆశయాలను, ఆయన చూపిన సత్యం, అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అనుసరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛ భారత్ సాకారం కావడానికి ప్రతీ పౌరుడూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగానే గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పల్లెలను అన్ని విధాలుగా బలోపేతం చేశారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేశారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర వెంకట శివాజీ, ఉక్కుర్తి వెంకటరావు, దూలపల్లి ప్రసాద్, చిలుకూరు నాగ సుబ్రహ్మణ్యం, చిలుకూరు చంద్రశేఖర రావు, బొంతు శ్రీనివాస్ తదితరులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విబి- జి రామ్ జి గ్రామ సభల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం అక్టోబర్ 2:**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కైకలూరు మండలంలో ఒకే రోజున విబి- జి రామ్ జి గ్రామసభలు నిర్వర్తించడం జరిగింది ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు. పంచాయతీ సెక్రెటరీ మరియు ప్రజా ప్రతినిధుల మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శరణ్ కుమార్, దొడ్డిపట్ల ఎఫ్ఏ గంగుల వీరాంజనేయులు, ఆచవరం ఎఫ్ఏ కంచర్ల యెసేపు, వింజరం ఎఫ్ఏ కుర్మా సుదర్శన్, పల్లెవాడ ఎఫ్ఏ కోటే బెంజిమెన్, శృంగవరపాడు ఎఫ్ఏ రవీంద్ర, తామరకొల్లు ఎఫ్ఏ ఏ సాగరిక, సీతనపల్లి ఎఫ్ఏ ఘంటసాల పద్మ, నర్సాయపాలెం ఎఫ్ఏ బాడావుల వరలక్ష్మి, రాజపట్నం ఎఫ్ఏ గంజి రాంబాబు, వేమవరపాడు ఎఫ్ఏ ఆళ్ల నాగబాబు, గోపవరం ఎఫ్ఏ రాజేశ్వరి, రామవరం ఎఫ్ఏ రవితేజ, వదర్లపాడు ఎఫ్ఏ ప్రేమ్ కుమారి, వరాహపట్నం ఎఫ్ ఎ మంజుల, గోనుపాడు ఎఫ్ఏ బి పెద్దింట్లమ్మ, భుజవలపట్నం ఎఫ్ఏ యమ్ ప్రసన్న కుమార్, నత్తగుళ్లపాడు ఎఫ్ఏ కిరణ్, చటాకయ్ ఎస్ఏ ఎం నరసింహ, పెంచికలమర్రు ఎఫ్ ఎ అరుణ, గుమ్మలపాడు ఎఫ్ఏ రోజా, ఆలపాడు ఎఫ్ఏ పూర్ణ సాయి, కొట్టాడా ఎఫ్ఏ జాన్ విక్టర్, మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వేంకటేశ్వరుని భక్తకోటికి విస్తత ఏర్పాట్లు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో దర్శనానికి క్యూలైనుల్లో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంచినీటితో పాటు అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

# అర్హత కలిగిన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

అర్హత కలిగిన ప్రజలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు.

మండలంలోని చంద్రాల, పెంజేంద్ర, డోకిపర్రు, గుడ్లవల్లేరులో ప్రత్యేక గ్రామ సభలను శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో ఆయన గ్రామస్థులతో వివిధ అంశాలపై చర్చించారు.

గ్రామస్థుల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను అధికారులు నమోదు చేసుకుని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ గ్రామ సభలు ప్రజలకు, అధికారులకు మధ్య సమన్వయానికి వేదికగా నిలుస్తాయన్నారు.

ప్రతి ఒక్కరూ గ్రామాభివద్ధిలో భాగస్వాములు కావాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో పంచాయతీ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, సుధారాణి, మల్లేశ్వరరావు, డి.ఫణిదీప్, చాపరాల బాలాజి, బొప్పన శివ, అడుసుమిల్లి రామ్మోహనరావు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొండలమ్మ భక్తులకు అన్నప్రసాద వితరణ

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**



మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణ భక్తులకు శుక్రవారం నిర్వహించారు. ఈ అన్నప్రసాద వితరణను దాతలు వేమవరం వాస్తవ్యులు స్వర్గీయ రుద్రపాక అన్నపూర్ణ దేవి జ్ఞాపకార్థం వారి మనవళ్ళుచే చేపట్టారు. అన్న ప్రసాద వితరణకు సహకరించిన దాతను ఈవో ఆకుల కొండలరావు శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారు లడ్డూ ప్రసాదములు అందజేశారు. దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపళ్ళి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మీ పావని, పెద్దిబోయిన శ్యామల దేవి, ఉస్తేల కోటేశ్వరమ్మ, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొనారు.

# అంగన్‌వాడీ అమ్మాజీకి స్వచ్ఛాంధ్ర అవార్డు



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

మండలంలోని శేరీ దగ్గుమిల్లి 1 అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్త ఎ.అమ్మాజీకి స్వర్ణాంధ్ర అవార్డును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అందించారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా విలేకరులకు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఎన్.కాంతకుమారి, సూపర్‌వైజర్ జయంతి పాల్గొని అభినందించారని చెప్పారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,అక్టోబర్ ,03,2026

# గాంధీ జయంతి రోజునే అక్రమ మద్యం అమ్మకం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.02.**

గాంధీ జయంతి రోజున ఎక్సైజ్ పోలీసులు దాడులు చేయగా మండలంలోని డోకిపర్రులో అక్రమంగా మద్యం అమ్ముతూ జి.జఫ్రీజ్ అనే వ్యక్తి శుక్రవారం పట్టుబడ్డాడు. పది 180ఎంఎల్ బాటిల్స్‌ను నిందితుడి నుంచి స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని గుడివాడ ఎక్సైజ్ సీఐ పి.వెంకటరమణ తెలిపారు.

# ఎద్దులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 2:**



రాజంపేట నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు కు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు ఆయన స్వగృహంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 82వ జన్మదిన సందర్భంగా నాయకులు ఆయనకు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు.
నిస్వార్థంగా ప్రజాసేవలో ప్రత్యేకించి టిడిపిలోనే కొనసాగుతున్న ఎద్దుల సుబ్బరాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఎంతో ఆత్మీయంగా ఆయనను అభినందించారు. శుక్రవారం రాత్రి ఆయన స్వగృహంలో నాయకులు కలిశారు.
మాజీ చైర్మన్ కలిసిన వారిలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మండల టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వరయ్య పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పూ తా రామచంద్రయ్య ఉన్నం కిరణ్ స్వామి , పామూరు సుబ్రహ్మణ్యం కృష్ణారెడ్డి వినోద్ రెడ్డి యువ నాయకులు వినోద్ రెడ్డి రఘునాథ్ రెడ్డి ఆడిటర్ పుత్త శివానంద రాయల్ మఠం రాజు, శ్రీరామ్ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను ఆచరిద్దాం: మండల నాయకులు ఓం ప్రకాష్



**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల పంచాయతీ ఆవరణలో 157వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ద్వారకాతిరుమల మండల నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ విచ్చేసి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అందించిన సేవలను కొనియాడారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింసలే మన అందరికీ ఎప్పటికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, జనసేన నాయకులు మొయ్య శివకుమార్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి ఊర్ల శ్రీను, మండల బీసీ నాయకులు బొండాడ సత్తిబాబు, యన్నంశెట్టి తేజ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి జీ టీవీ శ్రీనివాసరావు, వీఆర్వో మహాలక్ష్మి అలాగే సచివాలయ సిబ్బంది పాల్గొని మహాత్మునికి నివాళులర్పించారు.

# ఖైదీలకు సత్ప్రవర్తన పై అవగాహన

**జన సముద్రం న్యూస్, కోహెడ**
**అక్టోబర్ 2 : (కోహెడ ప్రసాదరావు)**




మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. సుదర్శన్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా జైలులో ఖైదీలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఏ. కుమారస్వామి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి, సిద్దిపేట ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ జైలులో ఉన్న సమయంలో సత్ప్రవర్తనతో మెలగాలని, క్షణికావేశంలో చేసిన తప్పులను పునరాలోచించుకొని తమ ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని సూచించారు. జైలు శిక్షను కేవలం శిక్షగా కాకుండా, జీవితాన్ని సరిదిద్దుకునే అవకాశంగా భావించాలని తెలిపారు.
జైలు నుంచి విడుదలైన అనంతరం తిరిగి నేరాలకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవిస్తూ సమాజానికి సేవ చేయాలని ఖైదీలకు సూచించారు. సత్ప్రవర్తన, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవరచుకొని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో శరత్ బాబు, అడ్వకేట్, ఎం. రవి కుమార్, అడ్వకేట్,జైలర్ వికాస్ పాల్గొన్నారు.

# 16 ఏళ్ల సేవకు వీడ్కోలు.. ప్రేమలతకు ఘన సన్మానం

## నేదునూరు గ్రామంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం





**కందుకూరు న్యూస్ (అక్టోబర్ 2)జనసముద్రం**

నేదునూరు గ్రామంలో సుమారు 16 సంవత్సరాల పాటు ప్రజలకు వైద్య సేవలు అందించిన ఎంపీహెచ్ఏ ( ప్రేమలతబదిలీకావడంతో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నల్లి శ్రీధర్, వార్డు సభ్యులు శ్యామల, మాపల్‌రెడ్డి, కళ్యాణకర్ వరుణ్‌కుమార్, శంకర్, బాబు, ప్రవీణ్ యాదవ్, బాల్‌రెడ్డి, నేదునూరు గ్రామ యువత, శ్రీశైలం వెంకటేష్, గ్రామ ఆశా కార్యకర్త తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. నేదునూరు గ్రామంలో 16 ఏళ్లపాటు సేవలందించిన ప్రేమలత సేవలను గ్రామ ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవల్లో తన వంతు బాధ్యతను నిర్వర్తించారని పేర్కొన్నారు.
బదిలీపై వెళ్తున్న ప్రేమలతకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె తదుపరి సేవా ప్రస్థానం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు

# గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: టీడీపీ నేతలు

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/ అక్టోబర్ 2/ద్వారకాతిరుమల**

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ద్వారకాతిరుమల మండల పరిషత్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో నెలకొల్పిన గాంధీజీ విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో తదితరులు పాల్గొని గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం, కొత్తగా మంజూరైన స్పాజ్ పింఛన్‌ను లబ్ధిదారునికి టీడీపీ



జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఇమ్మడి రత్నాజీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కేవలం ఒక వ్యక్తి కాదని, అదొక శక్తి అని కొనియాడారు. సత్యం, అహింస అనే రెండు బలమైన ఆయుధాలతోనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుడని స్మరించుకున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని, 'స్వచ్ఛ భారత్' ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నియోజకవర్గశాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ సాకారం చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతకు, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గాంధీజీ చూపిన బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా త్వరలో మండలంలో ప్రత్యేకంగా 'స్వచ్ఛతా యువత' కార్యక్రమాలు చేపడతామని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పలువురు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

# ఐదో రోజూ కొనసాగిన.. గురుకుల పార్ట్‌టైమ్ ఉద్యోగుల మహా ధర్నా

- **వర్షంలోనూ కొనసాగిన నిరసన...**
- **జరిపిన చర్చలు ప్రకారం మాట తప్పకుండ సమస్యలు పరిష్కరించాలి ...**
- **జీతాలు వెంటనే ఇస్తామన్నారు నేటికీ పడలేదు...**
- **రేపు కూడా మహా ధర్నా కొనసాగుతుంది**

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2 ;**

విజయవాడ ధర్నా చౌక్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల సంస్థలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లు, సిబ్బంది నిర్వహిస్తున్న మహా ధర్నా శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు మహా ధర్నాను కొనసాగించారు. ఈ మహా ధర్నాకు కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అధ్యక్షత వహించారు. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి (అమరావతి పార్టీ ఏపీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు సూచన మేరకు), న్యాయవాది జైభీమ్ రావు, భారత్ పార్టీ అధ్యక్షులు జడా శ్రావణ్ కుమార్, మాజీ శాసనమండలి సభ్యులు ఎస్. రామకృష్ణ, విశ్వ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు కుటుంబరావు, ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. ఉమామహేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు డి. హారనాథ్, ఏఐసీసీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవలింగరాజు తదితరులు హాజరై పార్ట్‌టైమ్ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లు,






లెక్చరర్లకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.
పార్ట్‌టైమ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారుస్తామని హామీ ఇచ్చి మాట తప్పడంతో గత్యంతరం లేక మహా ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఐదు రోజులుగా విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన కొనసాగుతున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సంప్రదింపులు జరగకపోవడం విచారకరమన్నారు.
ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బడ్జెట్ కేటాయిస్తున్న ప్రభుత్వం, గురుకులాల ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లు, సిబ్బందికి వేతనాలు చెల్లించలేని పరిస్థితి రావడం సిగ్గుచేటని నాయకులు విమర్శించారు.
విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పార్ట్‌టైమ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు**

– పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.
– రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు, బాధ్యతలు నిర్వహిస్తున్నందున సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.
– పార్ట్‌టైమ్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించాలి.
– ఉద్యోగ భద్రత కల్పించాలి.
– దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసును పరిగణనలోకి తీసుకుని తగిన న్యాయం చేయాలి.
– ఉద్యోగులతో చర్చలు జరిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

పార్ట్‌టైమ్ ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, మంత్రి హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ మహా ధర్నాను కొనసాగిస్తున్నామని నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్ట్‌టైమ్ ఉద్యోగుల నాయకులు మున్నెల్లి గురురత్నం, మురగారెడ్డి, యేసోబు, చినబాబు, వర్మ, సునీత, గిరిజా, గోవిందు, శెట్టి శివ, కమలా, అనిల్, శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, ప్రకాష్, ఆహ్వానం, కిషోర్, నాగరాజు, శ్యామ్, విజయ్ కుమార్, వాసుదేవరావు, శ్రీనివాసరావు, ప్రవీణ రెడ్డి, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సమాచారం ప్రకారం కూడా గ్రామసభ ద్వారా గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయడం ఈ ప్రక్రియలో ముఖ్యమైన అంశం.

**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా బ్యూరో**

మోరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ శ్రీ కట్ట రాజేందర్ గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి పనుల ఎంపికతో పాటు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో చర్చించారు.
గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యత ఇవ్వడంపై చర్చ జరిగింది. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, ప్రజలకు ఉపయోగపడే పనుల గుర్తింపు తదితర అంశాలపై గ్రామసభలో అభిప్రాయాలను స్వీకరించారు. గ్రామసభ నిర్ణయాలకు అనుగుణంగా



పనులను ఎంపిక చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ ఆగునూరి గంగరాజం, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి హుమే ఉమేరా, పాలకవర్గ సభ్యులు సునీత, అనిల్, శారద,



గంగాధర్, విజయ్, గణేష్, తిరుపతి, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ రెడ్డి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సంఘాల ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల ఇళ్లల్లో కనిపించని విద్యుత్ వెలుగులు...?

## - నోటీసు ఇవ్వకుండానే సరఫరా నిలిపివేత..చిన్నారులు, వృద్ధుల ఇబ్బందులు.

**జన సముద్రం న్యూస్,**
**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 2.**

పినపాక మండలం, దుగినేపల్లి ఎస్టీ కాలనీ పరిధిలో గిరిజనుల నివాస గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వివాదాస్పదంగా మారింది. ఎటువంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వకుండానే విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంపై గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దిగినేపల్లి ఎస్టీ కాలనీ పరిధిలో సుమారు 42 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారు. గత రెండేళ్లుగా వాటిలో 38 స్థానిక గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే ఇప్పటివరకు ఆయా ఇళ్లకు అధికారికంగా ఇంటి నంబర్లు కూడా మంజూరు కాలేదని వారు చెబుతున్నారు.
నివాసితులంతా నిరుపేద గిరిజన కుటుంబాలే. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో చిన్నారులు, వృద్ధులతో నివసిస్తున్న కుటుంబాలు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నాయి. విద్యుత్ మీటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే కనీసం 15



రోజుల గడువు ఇచ్చి, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని గిరిజనులు పేర్కొంటున్నారు.

**తక్షణమే విద్యుత్ పునరుద్ధరించాలి :**

ఇప్పటికైనా సంబంధిత మండల విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గిరిజనులు నివసిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతూ బయ్యారం విద్యుత్ ఉపకేంద్రంవద్ద కాలనీలోని మహిళలు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. గిరిజనులు రెండేళ్లుగా నివసిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను



అధికారికంగా వారికి కేటాయించి, ఇంటి నంబర్లు మంజూరు చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రయాణికుల సేవలో జగిత్యాల బస్‌స్టేషన్ బృందం

(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా బ్యూరో

జగిత్యాల ప్రయాణికుడు బస్సులో ప్రయాణిస్తూ తన బ్యాగ్‌ను బస్సులోనే వదిలి వెళ్లగా, అందులో ఉన్న రూ.80 వేల నగదు, సెల్‌ఫోన్, పర్సు తదితర వస్తువులను గుర్తించి సురక్షితంగా తిరిగి ప్రయాణికుడికి అప్పగించి జగిత్యాల బస్‌స్టేషన్ సిబ్బంది తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

కాజీపేటకు చెందిన సిరిమల్లె ప్రవీణ్ వరంగల్ బస్‌స్టేషన్ నుంచి డీలక్స్ బస్సులో ప్రయాణిస్తూ హుజురాబాద్ బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ వాష్‌రూమ్‌కు వెళ్లి తిరిగి వచ్చేలోపు బస్సు బయలుదేరింది. దీంతో తన బ్యాగ్, అందులో ఉన్న రూ.80 వేల నగదు, సెల్‌ఫోన్, పర్సు తదితర వస్తువులు బస్సులోనే ఉండిపోయాయని గుర్తించిన ప్రవీణ్‌వెంటనేజగిత్యాలబస్‌స్టేషన్‌ను సంప్రదించారు. అయితే ప్రయాణికుడి వద్ద టికెట్ లేకపోవడంతో



బస్సుఏ డిపోకు చెందినదో ఖచ్చితంగా తెలియలేదు. హుజురాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే డీలక్స్ బస్సు అని ప్రయాణికుడు తెలిపాడు.

దీంతో జగిత్యాల బస్‌స్టేషన్ డిపో మేనేజర్ ఎన్. రమేష్ గారి అనుమతితో సిబ్బంది అప్రమత్తమై, తమ డిపోకు వచ్చిన ప్రతి డీలక్స్ బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరి ప్రయత్నంలో ఒక డీలక్స్ బస్సులో ప్రయాణికుడు తెలిపిన బ్యాగ్, నగదు, సెల్‌ఫోన్, పర్సు తదితర వస్తువులను గుర్తించారు.

వెంటనే ప్రయాణికుడికి సమాచారం అందించి, అతను జగిత్యాల బస్‌స్టేషన్‌కు చేరుకున్న అనంతరం అందరి సమక్షంలో బ్యాగ్‌లోని వస్తువులను వీడియోలో నమోదు చేసి, రూ.80 వేల నగదుతో పాటు సెల్‌ఫోన్, పర్సు, బ్యాగ్‌లో ఉన్న ఇతర వస్తువులను సురక్షితంగా అతనికి అప్పగించారు.

తన విలువైన వస్తువులు తిరిగి లభించడంతో ప్రయాణికుడు సిరిమల్లె ప్రవీణ్ ఆనందభాష్పాలతో జగిత్యాల బస్‌స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల పట్ల బాధ్యతతో వ్యవహరించి, సమన్వయంతో పనిచేసిన జగిత్యాల బస్‌స్టేషన్ బృందాన్ని అభినందించారు.

# ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 2.

పినపాక మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు, స్థానిక సర్పంచ్ అరిగేల అలివేలుతో కలిసి సందర్శించి, వసతి గృహంలోని విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.అనంతరం విద్యార్థుల వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందుతున్న తీరును పరిశీలించి, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ,విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఏడిఏ తాతారావు సూచించారు.



ఈ సందర్భంగా వసతి గృహంలోని స్లాబ్ లీకేజీ, స్నానాలు గదుల సమస్య, ప్రహరీ గోడ లేకపోవడం, ఫ్లోరింగ్ శిథిలావస్థకు చేరటం ఇతర సమస్యలను పరిశీలించిన వారు వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు తెలిపారు. అనంతరం వసతి గృహ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# విబిజి రాంజీ పథకం ప్రతి గ్రామానికి ఉపయోగం : ఏ డి ఏ తాతారావు.

జన సముద్రం న్యూస్,అక్టోబర్ 2.
పినపాక నియోజకవర్గం ప్రతినిధి,

గాంధీజీ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మండల కేంద్రంలోని పినపాక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు హాజరవడం జరిగింది. స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అధికారి ఏ డి ఏ తతారావు మాట్లాడుతూ వి బి జి రాంజీ పథకంలోని 318 అంశాలపై ప్రతి గ్రామస్తుడు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ పంట కాలువలు, రహదారి నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణం, నూతన భవనాలు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందే అవకాశం ఉంటుందని గ్రామస్తులకు, ప్రజా ప్రతినిధులకు



సూచించారు.

ఈపథకాన్నిసద్వినియోగం చేసుకుంటే గ్రామాభివృద్ధి తప్పక జరుగుతుందని అధికారుల సహకారంతో అవసరమైన పనుల మంజూరు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో మండలంలోని రైతులు వ్యవసాయ పంట సాగు చేయకుండా వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. వి బి జి రాంజీ పథకం ద్వారా వాణిజ్య పంటల సాగుకు ప్రభుత్వం ద్వారా అందుతున్నసబ్సిడీలను రైతులు అందిపుచ్చుకోవాలని తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించిన వారవుతారని



రైతులకు సూచించారు.

గ్రామసభ నిర్వహణ అనంతరం పంచాయతీ సిబ్బంది సహకారంతో పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామపంచాయతీ ముఖ చిత్రాన్ని రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దిన అనంతరం వి బి జి రాంజీ పినపాక పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను గ్రామంలోని వనరులు, గృహాలు, రహదారులు ఇతర ప్రాంతాలపై మ్యాప్ ద్వారా గ్రామస్తులకు వివరించడం జరిగింది.

ఈ గ్రామసభలో గ్రామస్తులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ బోధనలు ఆదర్శం
## -జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ



జనసముద్రం న్యూస్,
కోహెడ అక్టోబర్ 2: ( కోహెడ ప్రసాదరావు)

మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి అని జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో డిఆర్వో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావం పెంపొందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.

భావితరాలకు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రఫిక్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.దేశం కోసం మహాత్ముడు చేసిన సేవలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్లగంతుల సర్పంచ్ రవి,ఉప సర్పంచ్ కౌసర్ రషీద్,బయ్యా మల్లయ్య,వర్తక సంఘ అధ్యక్షులు పోల వెంకటేశ్,జూలూరు



వెంకటేశ్వర్లు,సముద్రాల రమేష్,ఎలకుర్తి వేణుగోపాల్,కొత్త విజయకుమార్,కొట్ర మధు, గాదె రాజు,గాదె నరేందర్,దొంతు చెన్నకేశవులు,ఎలకుర్తి సంతోష్,ఎలకుర్తి ప్రవీణ్,ముచ్చర్ల విజయకుమార్,బికుమాండ్ల వినోద్,కాసం సురేష్,కొర్వి శేకరయ్య,ఎలకుర్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ...!



**- అర్ధరాత్రి అత్యవసర తరలింపు.. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్.**

**-సకాలంలో స్పందించిన వైద్యులు, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు.**

జన సముద్రం న్యూస్,
పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 2.

అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు.

మణుగూరు మండలం పగడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిషా భీమా, భర్త రమేష్ గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు.

అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు.

రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రి నుంచి 108 అత్యవసర వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి గర్భిణిని తరలించారు.

అర్ధరాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 108 సిబ్బంది వేగంగా స్పందించడంతో పాటు, భద్రాచలం వైద్య బృందం కూడా ముందస్తు సమన్వయంతో చికిత్సకు సిద్ధమైనట్లు కర్నే రవి తెలిపారు.

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం పరిస్థితిని పరిశీలించి అత్యవసరంగా సిజేరియన్ నిర్వహించినట్లు తెలిపారు.

తద్వారా తల్లి, రెండో శిశువుకు అవసరమైన వైద్య చికిత్స అందించగలిగారని పేర్కొన్నారు.

ఒకవైపు మొదటి శిశువు జననం, మరోవైపు రెండో శిశువు కోసం అత్యవసర వైద్య చర్యలు అవసరమైన సమయంలో వైద్యుల మధ్య జరిగిన సమన్వయం కీలకంగా మారిందని ఆయన అన్నారు.

మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముడిగొండ రామకృష్ణ, స్రవంతి సిస్టర్‌తో పాటు మణుగూరు, భద్రాచలం వైద్య సిబ్బంది తీసుకున్న సకాల నిర్ణయాలు అభినందనీయమని కర్నే రవి పేర్కొన్నారు.

అత్యవసర సమయంలో 108 సిబ్బంది అందించిన సేవలు కూడా ప్రత్యేకంగా ప్రశంసించదగ్గవని అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు అత్యవసర సమయంలో 108 సేవలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఒక్క క్షణం ఆలస్యం జరిగినా పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉన్న సమయంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 బృందం సమన్వయంతో స్పందించడం అభినందనీయం అని కర్నే రవి అన్నారు.

ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే ప్రతి వైద్యుడు, నర్సు, అత్యవసర వాహన సిబ్బంది సేవలను సమాజం గుర్తించి గౌరవించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్, మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, స్రవంతి సిస్టర్, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వైద్యుల సమన్వయం.. 108 సేవల వేగం.. సకాలంలో చికిత్స ఒక కుటుంబానికి ఆనందాన్ని అందించాయి.

# చింతలపూడిలో మళ్ళీ తెరపైకి ఇసుక మాఫియా.. అడ్డుకున్న పోలీసులు!

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్02

చింతలపూడి (మం) సీతానగరం గ్రామ పరిధిలొ ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను చింతలపూడి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు,

**నిన్నటి బిల్లుతొ నేటి దందా.. పోలీసులకు దొరికిపోయారు!**

ఏపీ నుండి తెలంగాణకు ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్లు, నిన్నటి బిల్లును చూపిస్తూ తప్పించుకోవాలని చూశారు, అయితే వాహనాలపై అనుమానం వచ్చిన చింతలపూడి సీఐ క్రాంతి కుమార్, ఎస్ఐ కె. సతీష్ కుమార్ ఆధ్వర్యంలొ పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు,

తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పర్మిట్ లేకుండా ఇసుకను ఇతర రాష్ట్రానికి తరలిస్తున్నట్లు



తేలింది, దీంతో లారీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**ఉపేక్షించం.. ఎస్ఐ సతీష్ కుమార్ హెచ్చరిక**

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె. సతీష్ కుమార్ స్పష్టం చేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram